
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andra Pradesh States

ప్రకాశం బ్యారేజీ 70 గేట్లు ఎత్తివేత

విజయవాడ, ఆగష్టు 31 (వార్తాప్రభ) : కృష్ణా నది ప్రకాశం బ్యారేజీకి వరద ఉద్ధృతి కొనసాగుతోంది. ప్రస్తుతం బ్యారేజీకి 3.24 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు మొత్తం 70 గేట్లు ఎత్తి 3.2లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. బ్యారేజీ నుంచి కాల్వలకు 3,507 క్యూసెక్కులు విడుదల చేశారు. కృష్ణానది పరివాహక ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

సంపుటి : 23 | సంచిక : 165 | ది.1-9-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

భారీ వర్షాలతో తెలుగు రాష్ట్రాలలో

స్తంభించిన జనజీవనం..

10 రాష్ట్రాలకు అస్నా తుఫాన్ ఎఫెక్ట్

విశాఖపట్నం,ఆగష్టు 31 (వార్తాప్రభ) : అరేబియా సముద్రంలో ఏర్పడిన అస్నా తుఫాన్ దూసుకొస్తోంది. గత 24 గంటలుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఇప్పటికే రాష్ట్రం అతలంకుతలం అవుతుంది. జనజీవన స్తంభించింది. కొండ చరియలు విరిగి పడుతున్నాయి. ఇప్పటికే ఆరు గురు చనిపోయినట్టు వార్తలు వస్తున్నాయి. 24 గంటలు నుండి కురు స్తున్న వర్షాలతో గంటకు 13-15 కిమీ వేగంతో పశ్చిమ దిశగా అస్నా దూసుకొస్తున్నట్లు కేంద్ర వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర వాయువ్య దిశగా క్రమంగా కదులుతోందని పేర్కొన్నారు. అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా మారి అది కాస్తా తుఫాన్‌గా మారింది. 24 గంటల్లో తీరం దాటే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ఈ తుఫాన్ ఎఫెక్ట్ 10 రాష్ట్రాలకు ఉంది. అందులో.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉన్నాయి. మరోవైపు.. ఆంధ్రా తీరప్రాంతాలు మేఘావృతమై ఉన్నాయని.. ఈ అర్ధరాత్రికి ఉత్తర ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా ప్రాంతాలను దాటుతుందని భావిస్తున్నారు.

ఆంధ్రా, తూర్పు తెలంగాణ భారీ వర్షాల హెచ్చరిక.. అల్పపీడనం క్రమంగా పశ్చిమ దిశగా కదులుతుంది. దీని కారణంగా కోస్తాంధ్ర, తూర్పు తెలంగాణాలో ఈరోజు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే.. రాయలసీమ, కర్ణాటక, దక్షిణ ఛత్తీస్‌గఢ్, ఉత్తర ఒడిశా, దక్షిణ విదర్భ పరిసర ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రేపు కూడా.. తెలంగాణ, విదర్భతో పాటు పరిసర ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు.. కోస్తాంధ్ర, తెలంగాణాలో ఈరోజు రెడ్ వార్నింగ్ జారీ చేశారు. రేపు కూడా విదర్భలో రెడ్ అలర్ట్ అమలులో ఉండనుంది.

ఈ రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం.. రేపు అల్పపీడనం ఉత్తరం వైపు పయనిస్తే మధ్యప్రదేశ్‌లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. అలాగే.. సెప్టెంబర్ 2-3 తేదీలలో పంజాబ్, రాజస్థాన్‌లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే.. అల్ప పీడన ప్రభావంతో ఈరోజు ఢిల్లీలో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని.. రేపు మరుసటి రోజు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

అస్నా అరేబియా సముద్రం నుండి వాయువ్య దిశగా కదులుతోంది.. సైక్లోనిక్ తుఫాను అస్నా.. ఈశాన్య అరేబియా సము ద్రంలో ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. ఇది గంటకు 13-15 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ దిశగా కదులుతోంది. దీని స్థానం క్రమంగా ఉత్తర అరేబియా సముద్రం నుండి వాయువ్య దిశగా కదులు తోంది. అల్పపీడన ప్రాంతం మొత్తం భారత ఉపఖండాన్ని దాటి గుజరా త్‌ను దాటి సముద్రాన్ని చేరుకుని తుఫాన్‌గా మారనుంది. ఈ క్రమంలో గుజరాత్‌లో ముందే హెచ్చరికలు జారీ చేశామని అధికారులు చెప్పారు. అరేబియా సముద్రంపై ఏర్పడిన 'అస్నా' తుపానుగా మారింది. 1976 తర్వాత ఆగస్టులో అరేబియా సముద్రాన్ని తాకడం ఇదే తొలిసారి. కాగా.. ఈ తుఫాన్ కు పాకిస్తాన్ అస్నా అని పేరు పెట్టింది.

జిల్లా కలెక్టర్, ఎస్పీ, విచారణ అధికారులు, జెఎన్టియు విసి, సైబర్ నిపుణులతో సమీక్షించిన సిఎం

- ఆడబిడ్డల రక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు....
- సైబర్ నిపుణులతో లోతుగా దర్యాప్తు :- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



అమరావతి,ఆగష్టు 31 (వార్తాప్రభ) : కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో హిడెన్ కెమేరాలు పెట్టారనే అంశంలో జరుగుతోన్న విచారణపై సంబంధిత అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఘటన వెలుగు చూసిన తరువాత ఎస్పీ, కలెక్టర్ ను నిన్న కళాశాలకు పంపిన ముఖ్యమంత్రి...అప్పటి నుంచి విచారణ వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. వందల మంది విద్యార్థినులకు సంబంధించిన అంశం కావడంతో ఘటనను సిఎం సీరియస్ గా తీసుకున్నారు. దీనిపై కేసు రిజస్టర్ అయిన అనంతరం జరుగుతున్న విచారణపై సిఎం రివ్యూ చేశారు. ఇప్పటి వరకు విచారణలో సాధించిన పురోగతిపై అధికారులతో చర్చించారు. విద్యార్థినులు చెప్పే అంశాల ఆధారంగా లోతుగా, అన్ని కోణాల్లో విచారణ జరపాలన్నారు. ఇప్పటి వరకు జరిపిన పరిశీలనలో హిడెన్ కెమేరాలు ఏవీ దొరకలేదని అధికారులు చెప్పగా...మరింత లోతుగా విచారణ జరపాలన్నారు. అనుమానితుల ఫోన్లు, ల్యాప్ ట్యాప్ లను సైబర్ నిపుణుల ద్వారా పరిశీలించాలన్నారు. డాటా తొలగించే అవకాశాన్ని కూడా పరిగణలోకి తీసుకుని టెక్నికల్ గా ఉన్న అన్ని వనరులను ఉపయోగించుకోవాలన్నారు. ఆడబిడ్డల భద్రత, మహిళల వ్యక్తిగత గోప్యత విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఇటువంటి ఘటనలు జరగకుండా సైబర్ సెక్యూరిటీ నిపుణుల ఆధ్వర్యంలో డీ బగ్గింగ్ డివైసెస్ తో అన్ని చోట్లా తనిఖీలు చేపట్టే విషయాన్ని పరిశీలించాలని ఆదేశించారు. నేరం జరిగిందా లేదా అనేది పూర్తి విచారణ తరువాతనే తేలుతుందని....తప్పు జరిగిందని తేలితే మాత్రం నిందితులను వదలేది లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో విద్యార్థినుల మనోభావాలను గౌరవించాలని సిఎం సూచించారు. వారి ఆవేదన అర్థం చేసుకుని విచారణ చేయాలని సూచించారు. చదువుకునే ఆడబిడ్డలకు ఇలాంటి వివాదం తలెత్తితే మానసికంగా తీవ్ర ఆందోళన చెందుతారని...వారికి, వారి తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ఎవరి దగ్గరైనా ఘటనకు సంబంధించి అదనపు సమాచారం, ఆధారాలు ఉంటే నేరుగా తనకే పంపాలని సిఎం కోరారు. ఇదే సమయంలో కొందరు ఈ ఘటనను ఆధారంగా చేసుకుని విద్యార్థులను మరింత భయపెట్టేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని....అలాంటి వారి చర్యలను అడ్డుకోవాలని సిఎం అధికారులకు సూచించారు. సున్నితమైన అంశాల విషయంలో తప్పుడు ప్రచారం మరింత నష్టం చేస్తుందని సిఎం అన్నారు. ఎప్పటికప్పుడు విచారణ వివరాలు తనుకు చెప్పాలని....ఘటనలో తప్పు ఉందని తేలితే మాత్రం ఎవరినీ ఉపేక్షించేది ఉండదని సిఎం స్పష్టం చేశారు. తిరిగి విద్యార్థినులు ప్రశాంతంగా చదువు కొనసాగించే పరిస్థితి కల్పించాలని సిఎం అధికారులను ఆదేశించారు.

ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి - మంత్రి కొలుసు పార్థసారథి

నూజివీడు, ఆగష్టు 31 (వార్తాప్రభ) : రెండురోజులుగా ఎడతెరుపు లేకుండా కురుస్తున్న భారీ వర్సాలు కారణంగా నూజివీడు నియోజకవర్గంలో గల పోతురెడ్డిపల్లి గ్రామంలో గల ఉర చెర్వు, పెద్ద చెర్వు అన్నవరం, మొగలు చెర్వు నూజివీడు లో గల చెరువులు గండి పడడంతో నగరంలో పురవీధుల్లో మరియు వెలమ పేట ముంపుకు గురైన లోతట్టు ప్రాంత ప్రజలను పట్టణంలో గల జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్ కి దగ్గరుండి తరలించిన మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ప్రజలందరూ అధైర్య పడవద్దని ప్రభుత్వం అన్ని విధాలగా ఆదుకుంటాదాని మంత్రి భరోసా ఇచ్చారు మునినిపెన్నాడు లేని విధంగా నూజివీడు లో ఇంతటి వరద రావడానికి కారణం చెరువులు గుంటలు ఆక్వా చేసి కట్టడాలు నిర్మించడం ఊర చెరువులు సహితం కబ్జాకు గురికావడం కారణమని ప్రకృతి సంపదను సహజ వనరులను మనం కాసి కాపాడు కోవాలని అన్నారు ఈ లాంటి పరిస్థితులు మరలా పునరావృతం కాకుండా చూసుకోవాలిసిన బాధ్యత మనందరిదని అన్నారు ప్రజలకు అవసరమైన త్రాగునీరు నిత్యవసర సరుకులు మందులు అందుబాటులో ఉండేలాని అధికారులకు ఆదేశించిన మంత్రి అదేవిదంగా ప్రజలు జ్వరాలు ఇతర వ్యాధులకు గురికాకుండా అన్ని మందులు మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించిన మంత్రివర్యులు ఈ యన వెంట మున్సిపల్ కమీషనర్ రెవిన్యూ అధికారి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎన్, డి, ఆర్, ఎఫ్, బృందం, పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సహాయక చర్యలకు జిల్లాకు రూ.3కోట్లు నిధులు

భారీ వర్షాల తో సహాయక చర్యలపై సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి,ఆగష్టు 31 (వార్తాప్రభ) : రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ఉదయం నుంచి నిరంతరం సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకుని వర్షాల ప్రాంతాల్లో పరిస్థితులు, సహాయక చర్యలపై సమీక్షించారు. సీఎస్, డీజీపీ, మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలతో సాయంత్రం మరోసారి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సహాయక చర్యలకు జిల్లాకు రూ.3కోట్ల చొప్పున తక్షణ విడుదల చేయాలని ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా ఇప్పటి వంకు రాష్ట్రంలో 8 మంది మృతి చెందారని అధికారులు సీఎంకు వివరించారు. బాధిత కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున పరిహారం అందించాలని సీఎం ఆదేశించారు.

ఆ 3 జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తంగా ఉండాలి.. ఆదివారం కూడా వర్షాలు ఉంటాయన్న సమాచారం నేపథ్యంలో ప్రతి ప్రభుత్వ విభాగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. శ్రీకాకుళం-విశాఖపట్నం మధ్య ఇవాళ రాత్రికి తుపాను తీరం దాటే అవకాశముందని అధికారులకు సీఎంకు వివరించారు. ఉత్తరాంధ్రలోని 3 జిల్లాల్లో తీరం వెంట ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం ఆదేశించారు. 3 జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తతో ఉండాలన్నారు. తుపాను తీరం దాటే సమయంలో 55 నుంచి 65 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. తీరం దాటే సమయంలో గాలుల వేగంపై స్పష్టమైన అంచనాలతో సన్నద్ధంగా ఉండాలన్నారు. ఇప్పుడు తుపాను ఎంత వేగంతో ప్రయాణిస్తుంది..ఎటువైపు వెళుతోంది అనే విషయాన్ని విశ్లేషించి అందుకు అనుగుణంగా అధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. నష్టం జరిగిన తరువాత స్పందించడం కాదు..నష్టం తగ్గించేలా అధికారుల పనితీరు ఉండాలని స్పష్టంచేశారు. హుద్ హుద్ తుఫాను సమయంలో అనుసరించిన బెస్ట్ ప్రాక్టీసెస్‌ను నేడు పాటించాలని అధికారులకు సూచించారు. టెలీకాన్ఫరెన్స్‌లో అధికారులు, ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. వర్షాలు తగ్గేవరకు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొన్ని చోట్ల 10 నుంచి 20 సెంటిమీటర్ల వరకు వర్షపాతం నమోదైందని, ఆదివారం కూడా వర్షాలు పడతాయని తెలుస్తోంది. ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సీఎం ప్రజలకు సూచించారు. బుడమేరులో నీటి ఉద్ధృతి అధికంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర, అధికారులు సీఎంకు వివరించారు. విజయవాడ నగరంలో రోడ్లపై నిలిచిన నీటిని బయటకు పంపేందుకు తీసుకుంటున్న చర్యలను అధికారులు తెలిపారు

భారీ వర్షాలతో విజయవాడ డివిజన్ పరిధిలో పలు రైళ్లు రద్దు

అమరావతి,ఆగష్టు 31 (వార్తాప్రభ) : భారీ వర్షాలు విజయవాడ, గుంటూరు నగరాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఎడతెరిపిలేని వర్షంతో పలు చోట్ల రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో విజయవాడ డివిజన్ పరిధిలో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. భద్రతా కారణాల రీత్యా వీటిని రద్దు చేసినట్లు ఓ ప్రకటనలో పేర్కొంది. శని, ఆది, సోమవారాల్లో 20 వంకు రైళ్లు రద్దయ్యాయి. విజయవాడ- తెనాలి, విజయవాడ- గూడురు, తెనాలి- రేపల్లె, గుడివాడ- మచిలీపట్నం, భీమవరం- నిడదవోలు, గుంటూరు- రేపల్లె, విజయవాడ- మచిలీపట్నం, విజయవాడ- ఒంగోలు తదితర టౌన్ల మధ్య రాకపోకలు సాగించే రైళ్లు ఉన్నాయి. ఇందుకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవాలని ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే సూచించింది.

కొండచరియలు విరిగిపడి నలుగురి మృతి...

- రూ.5 లక్షల పరిహారం ప్రకటించిన సీఎం చంద్రబాబు
- విజయవాడలో భారీ వర్షాలు
- మొగల్రాజపురంలో కొండచరియలు విరిగిపడి నలుగురి మృతి
- తీవ్ర విచారం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

విజయవాడ,ఆగష్టు 31 (వార్తాప్రభ) : విజయవాడలోని మొగల్రాజపురంలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మేఘన, లాలు, బోలెం లక్ష్మి, అన్నపూర్ణ అనే వ్యక్తులు మరణించారు. దీనిపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. విజయవాడలో గత రెండ్రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దాంతో మొగల్రాజపురం సున్నపుబట్టి సెంటర్ లో ఈ ఉదయం కొండచరియలు విరిగి ఇళ్లపై పడ్డాయి. కాగా, సహాయక చర్యలపై సీఎం చంద్రబాబు అధికారులతో మాట్లాడారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

తక్షణ సహాయ చర్యలలో ఆర్ పి సిసోడియా

- రోజంతా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి వ్యక్తిగత పర్యవేక్షణ

విజయవాడ,ఆగష్టు 31 (వార్తాప్రభ) : తుఫాను నేపథ్యంలో రాష్ట్రం అతాకుతలం అవుతుండగా విపత్తుల నిర్వహణ (రెవిన్యూ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా సహాయక చర్యల కోసం నేరుగా రంగంలోకి దిగారు. అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఉదయం నుండే అయా జిల్లాల యంత్రాంగాలను అప్రమత్తం చేస్తూ వచ్చిన సిసోడియా, శనివారం విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయం నుండి పరిస్థితిని సమీక్షిస్తూ వచ్చారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్లను అప్రమత్తం చేసారు. అధికారులను సహాయ పునరావాస చర్యలలో నిమగ్నం అయ్యేలా అదేశాలు ఇచ్చారు. సిసోడియా విపత్తుల నిర్వహణ సంస్థ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి వివిధ శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్ ద్వారా పలు సూచనలు చేసారు. విజయవాడ మొగల్రాజపురం సమీపంలోని సున్నం బట్టీల సెంటర్ వద్ద భారీవర్షాల కారణంగా కొండ చరియలు విరిగిపడ్డ సమాచారంతో నేరుగా అక్కడికి వెళ్లిన సిసోడియా, సహాయకచర్యలను పర్యవేక్షించి క్షత గాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ సృజనను అదేశించారు. ఈ సంఘటనలో నలుగురు మృతి చెందగా ముఖ్యమంత్రి ఒక్కొక్కరికి రూ. ఐదు లక్షల సహాయం ప్రకటించారు. నగరంలోని లోతట్టు ప్రాంతాలను స్వయంగా పరిశీలించిన ఆయన, ఎప్పటి కప్పుడు తాజా సమాచారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అందిస్తూ, ఆయన ఆదేశాలకు అనుగుణంగా అధికారులకు సూచనలు చేసారు. చరవాణి సమీక్షలో అధికారులతో మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తం చేయవలసిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రత్యేకించి ప్రాణనష్టం తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్తు శాఖ ఈ విషయంలో కీలకంగా వ్యవహరించాలని స్పష్టం చేసారు. అపాయకర విద్యుత్తు లైన్లను గుర్తించి తదనుగుణ చర్యలు తీసుకోవాలన్నారు. వృక్షాలు నేలకూలి, కరెంట్ తీగలు తెగిపడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, మరోవైపు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే తక్షణమే స్పందించేలా అధికారులు సిబ్బందితో సిద్ధంగా ఉండాలన్నారు. అవసరమైన మేరకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ఆ సమాచారాన్ని ప్రజలకు తెలిసేలా ప్రచారం చేయాలని సూచించారు. ఎదురయ్యే సమస్యలను ముందుగానే గుర్తించి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. భారీ వర్ష సూచనలు కొనసాగుతాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. మత్స్యకారుల వేటకు వెళ్లకుండా చూడాలని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు

- 2లో

ప్రతి పేదకూ 'ఎన్టీఆర్ భరోసా'

- హామీకి కట్టుబడి తొలి నెల నుండే రూ.4వేల పెన్షన్
- మచిలీపట్నంలో సాయంత్రానికి 100 శాతం పంపిణీ పూర్తి
- పెన్షన్ల పంపిణీపై సచివాలయ సిబ్బంది చొరవ అభినందనీయం
- నిండు గర్భిణిగా ఉండీ పెన్షన్లు పంపిణీ చేయడం హర్షణీయం
- భారీ వర్షంలోనూ పెన్షన్ల పంపిణీ చేపట్టిన మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం,ఆగష్టు 31 (వార్తాప్రభ) : పేదలకు ఆర్థికంగా భరోసా కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నడచుకుంటోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు & ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని గిలకలదిండి, బుద్దాలపాలెం గ్రామాల్లోని లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. భారీ వర్షంలోనూ ఇంటింటికీ వెళ్లి లబ్దిదారులకు పెన్షన్లు అందించారు. ఆయా కుటుంబాల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. లబ్దిదారుల ఆర్థిక స్థితిగతులు, కుటుంబ పరిస్థితులు తెలుసుకున్నారు. పేదరికాన్ని అరికడతామన్న మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందుకే ఆర్థిక కష్టాలున్నా, ఇబ్బందులు ఎదురైనా.. హామీ మేరకు తొలి నెల నుండే పెన్షన్లు రూ.4వేలకు పెంచామన్నారు.

పెన్షన్ల చరిత్ర తెలుగుదేశానిదే.. పెన్షన్లను ప్రారంభించిందే తెలుగుదేశం ప్రభుత్వమని, ఎన్టీఆర్ రూ.30తో పెన్షన్లు ప్రారంభిస్తే.. చంద్రబాబు రూ.75 చేశారన్నారు. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ముక్కీ మూలిగీ రూ.200 చేస్తే.. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఏకంగా రూ.2000 చేశారు. రూ.3000 చేస్తానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక విడతల వారీ పెంపు పేరుతో పెన్షన్ దారుల్ని దగా చేశాడు. ఏటా పెంపు మాటపై కూడా నిలబడకుండా మోసం చేశాడు. ఒక్కో లబ్దిదారుడికి ఏకంగా రూ.40 వేల వరకు ఎగనామం పెట్టాడు. కానీ, చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే హామీ మేరకు రూ.4 వేలకు పెంచడమే కాకుండా ఏప్రిల్ నుండే పెంపు అమలు చేశారు. పేదల పక్షాన నిలిచే నాయకుడు కాబట్టే పేదల కష్టాలు గుర్తించారన్నారు.

తొలిరోజే 100 శాతం పెన్షన్లు పంపిణీ చేస్తాం.. పనులు చేసుకోలేక ఇబ్బందులు పడుతున్న వారు, వితంతువులు, దివ్యాంగులు, కుల వృత్తులు చేసుకునే వారికి పెన్షన్లను

- 7లో

తక్షణ సహాయ చర్యలలో ఆర్ పి సిసోడియా

(మొదటిపేజీ తరువాయి)

అత్యవసర బృందాలను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్లకు సూచించారు. వాగులు, వంకల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. మ్యాన్ హోల్సు వద్ద సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాలు, రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా అన్ని చర్యల తీసుకోవాలని ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థకు ఆటంకం లేకుండా పారిశుధ్య పనివార్లను సిబ్బందిని అప్రమత్తం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు

భారీ వర్షాల కారణంగా కొన్ని ప్రాంతాలలో ఇసుక సరఫరాలో అంతరాయం

● రాష్ట్ర గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ● రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఇసుక 15,19,239 మెట్రిక్ టన్నులు ● వర్షాలు తగ్గుముఖం పట్టిన తరువాత ఇసుక సరఫరా పునరుద్ధరణ

అమరావతి, ఆగష్టు 31 (వార్తాప్రభ) : గత రెండురోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఇసుక సరఫరాలో అంతరాయం నెలకొందని గనులు, అబ్కారీ, వాణిజ్య పన్నుల శాఖ ము ఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. వివిధ రీచ్ ల నుండి సరఫరా నిలిపివేసామని, వర్షాలు తగ్గుముఖం పట్టిన తరువాత అన్ని రీచ్ ల నుండి ఇసుక సరఫరా కొనసాగుతుందన్నారు. వినియోగదా రులు ఈ నేపథ్యంలో తమవంతు సహకారం అందించాలని సూచిం చారు. అదివారం నాటికి 39 ఇసుక నిల్వ కేంద్రాలలో 15,19,239 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు. శనివారం 18,031 మెట్రిక్ టన్నుల ఇసుక కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1,412 ధరఖాస్తులు అందాయన్నారు. వీరిలో 1,115 ధరఖాస్తుదారులకు 15,636 మెట్రిక్ టన్నుల ఇసుకను సరఫరా చేసామన్నారు.

జోరు వానలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన...

● నిర్విరామంగా 10 గంటల పాటు పర్యటించి ముంపు ప్రాంతాల పరిశీలన... ● తక్షణ సహాయ చర్యలకు కాల్ సెంటర్ ఏర్పాటు...

విజయవాడ,ఆగష్టు 31 (వార్తాప్రభ) : అకస్మాత్తుగా సంభవించిన భారీ వర్షాల ప్రకృతి విపత్తు నుంచి ప్రజలను కాపాడేందుకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. శుక్రవారం రాత్రి నుంచి కుండపోతగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న అతి భారీ వర్షంతో జలమయమైన ప్రాంతాలలో శనివారం జిల్లా కలెక్టర్ డా. జి. సృజన విశ్రాంతి లేకుండా పర్యటిస్తున్నారు. జిల్లాలో ఉన్న వాగులు, వంకలు, కాలువలు వర్షపు నీటితో పోటెత్తాయి. తీవ్ర వర్షాల కారణంగా ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రజలు సమస్యలను తెలుసుకొనేందుకు కాల్ సెంటర్ ఏర్పాటు చేసి సహాయక చర్యలు చేపట్టేలా పలు సూచనలు చేసారు. మొగల్రాజపురం సున్నపు బట్టీలు సెంటర్ ప్రాంతంలో కొండ చరియలు విరిగిపడిన ప్రదేశాన్ని పరిశీలించి మృతి చెందిన వారి కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా కల్పించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు పరిశీలించారు. శనివారం తెల్లవారుజామున ప్రారంభమైన జిల్లా కలెక్టర్ పర్యటన శనివారం సాయంత్రం వరకు కొనసాగింది. మునిగిపోయిన రోడ్లను నీరు నిలిచిన పల్లపు ప్రాంతాలను పరిశీలించి ఆయా ప్రాంతాల్లో ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో కురుస్తున్న వర్షభావంతో పాటు ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షపు నీటితో మైలవరం నియోజకవర్గం జి కొండూరు ఇబ్రహీంపట్నం ప్రాంతాలలో బుడమేరు వరదనీటి ముంపు వలన జలమయమైన ప్రాంతాలను కలెక్టర్ స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. ఇబ్రహీంపట్నం మండల సమీపంలో కొండపల్లి ఖాజామాన్యం వద్ద బుడమేరు కట్టతెగి భారీ ఎత్తున వరద నీరు నివాస ప్రాంతాలకు చేరుకోవడంతో అక్కడ నివాసముంటున్న ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. అక్కడకు చేరుకున్న 20 మంది ఎన్డీఆర్ఎఫ్ సభ్యుల బృందం సహాయక చర్యలు చేపట్టేందుకు కష్టపడుతున్నారు. కలెక్టర్ స్థానిక అధికారులను అప్రమత్తం చేసి ఎన్డీఆర్ఎఫ్ సభ్యుల బృందానికి తోడ్పాటు అందించాలని రెవిన్యూ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం ముంపుకు గురైన కొండపల్లి పారిశ్రామిక వాడ విటిపీఎస్ లోని పలు కాలనీలు ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో వద్ద లోతట్టు ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. చందర్లపాడు మండలం ముప్పాళ్ళ వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు కొనసాగించకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్థానిక అధికారులను ఆదేశించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి వాగులు పొంగిపొర్లడంతో నందిగామ చందర్లపాడు మధ్య రాకపోకలు పూర్తిగా స్తంభించయని నందిగామ నుండి చందర్లపాడు వెళ్లే మార్గంలో అడవిరావులపాడు చందాపురంల వద్ద నల్లవాగు రోడ్లపై ప్రవహించడంతో రాకపోకలు స్తంభించా యని కలెక్టర్ తెలిపారు. అలాగే పెనుగంచిప్రోలు– నందిగామ, పెనుగంచిప్రోలు– జగ్గయ్యపేట మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడంతో ఆయా మార్గాలలో ప్రజలు ప్రయాణించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సృజన అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు మరో ఒకటి రెండు రోజుల పాటు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు రేయింబవళ్లు అప్రమతత్తతో ఉండాలని ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

కాపు నేతకు ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

అమలాపురం,ఆగష్టు 31 (వార్తాప్రభ) : అమలాపురం గడియార స్తంభం సెంటర్ నందు కాపు ఉద్యమ నేత స్వర్గీయ నల్లా చంద్రరావు 12వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి, కాపు నాయకులు నల్లా విష్ణుమూర్తి, నల్ల అజయ్, సంజయ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కుడుపూడి శ్రీనివాస్,ఏఐసీసీ మెంబర్ యార్లగడ్డ రవీంద్ర ,పట్టణ ఉపాధ్యక్షులు పేరి శర్మ, పట్టణ కార్యదర్శి ముల్లేటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేశ్వరం రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో నగరపాలక సంస్థలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

● నగరపాలక సంస్థ కమిషనర్ భావన ● సమస్యలుంటే టోల్ ఫ్రీ నంబర్ 1800 4255998కు సమాచారం అందించాలని సూచన

కాకినాడ,ఆగష్టు 31 (వార్తాప్రభ) : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని, అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన సూచించారు.రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రంలో, జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల అధికారులతో శనివారం కమిషనర్ సమావేశమయ్యారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో ముంపునీటి సమస్య లేకుండా చేయాలని ఆదేశించారు. అలాగే రోడ్లపై ఎక్కడా వర్షపు నీరు నిలిచిపోకుండా చూడాలని, వర్షపు నీటి ప్రవాహానికి అడ్డంకి లేకుండా డ్రెయిన్లను శుభ్రపరచాలని సూచించారు. ప్రజలకు ఎప్పటికప్పుడు తగు సూచనలు చెయ్యాలని, అవసరమైన సహాయక చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. కూలిపోయే భవనాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో కాకినాడ నగరపాలక సంస్థలో 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని కమిషనర్ భావన తెలిపారు. వర్షాలు కారణంగా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1800 4255998 సమాచారం అందించాలని తెలిపారు.ఇందుకు 24 గంటలు సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచామని కమిషనర్ వెల్లడించారు.

గిరిజనుల అభివృద్ధి చేస్తున్న కృషి అభినందనీయం

రౌతులపూడి,ఆగష్టు 31 (వార్తాప్రభ) : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ములగపూడి గ్రామంలో జాతీయ వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి బ్యాంకు (నాబార్డు) ఆర్థిక నిధులతో, ట్రైబల్ డెవలప్మెంట్ ఫండ్స్ (టీ.డి.ఎఫ్)స్కీం ద్వారా ప్రభుత్వేతర సంస్థ (ఎన్జీవో) అయిన స్వరాజ్య అభ్యుదయ సేవా సమితి వారు చేపట్టిన ఈనాటి 'మా తోట' మొక్కల పంపిణీ కార్యక్ర మంలో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా మాట్లాడుతూ జాతీయ వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి బ్యాంకు గిరిజనుల కోసం,వారి అభివృద్ధి కోసం నిధులు కేటాయించి పాటుపడడం నిజంగా అభినందనీయం అన్నారు. బ్యాంకు చేస్తున్న కృషిని ఎన్జీవో సంస్థలు ముందుకు తీసుకెళ్లి ఆ ఫలాలను గిరిజన ప్రజలకు అందేలా చేస్తున్న ఎన్జీవో సంస్థల కృషిని కూడా అభినంది ంచాలి అన్నారు.. గిరిజనుల సమస్యలు గుర్తించి, వారికి ఒక గుర్తింపు, గౌరవం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు .అన్న ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక గిరిజనులకు కొండపోడు పట్టాలి ఇచ్చి,జీడి మామిడి,మామిడి మొక్కలు పెంచుకునేలా అవకాశం కల్పించారు అన్నారు.. గిరిజనులకు రహదారుల నిర్మాణం,విద్య,వైద్య సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు.కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎన్ డి ఎ శ్రేణులు పాల్గొన్నారు..

చెరగని గీతలు బాపూ బొమ్మలు

అమలాపురం,ఆగష్టు 31 (వార్తాప్రభ) : బాబు గీతాలు హృదయంలో చెరగని బొమ్మలని, ఆయన బొమ్మలు మాట్లాడతాయని నవ్విస్తాయని సిగ్గుపడతాయని హృదయానందాన్ని అందిస్తాయని శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు, సీనియర్ తెలుగు లెక్చరర్ నల్లా నరసింహమూర్తి అన్నారు. అమలాపురం డాబా గార్డెన్స్ లో శ్రీ శ్రీ కళావేదిక జిల్లా శాఖ, కోనసీమ రచయితలసంఘం, బి.ఎస్.ఎన్ .బి.ఎన్.ఎం.బొంతు రత్న వేణి సాహితీ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ చిత్రకారుడు , సినీ దర్శకుడు,పద్మశ్రీ ,కళా ప్రపూర్ణ, డాక్టర్ బాపూవర్ధంతి సందర్భంగా జరిగిన సభలో నరసింహమూర్తి ప్రసంగించారు. సభకు కోనసీమ రైతు సంఘం అధ్యక్షులు డా.బి వి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు ఆయన మాట్లాడుతూ తెలుగు సినీ పరిశ్రమంలో 41చిత్రాలకు దర్శకత్వం వహించి తన ప్రతిభను చాటుకున్నారని తొలి చిత్రం 'సాక్షి'తో సినీ రంగంలో అడుగుపెట్టి సినీ పండితుల ప్రశంసలు పొందాలని ఆయన అన్నారు. బాలరాజు కథ ,ముత్యాల ముగ్గు,అందాల రాముడు, పెళ్లి పుస్తకం వంటి చిత్రాలు తెలుగు వారి హృదయాల్లో ఇంకా నిలిచే ఉన్నాయని ఆయన అన్నారు తొలుత బాబు చిత్రపటానికి కవులు నల్లా నరసింహమూర్తి, బి.వి వి.సత్యనారాయణలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.చేతి వృత్తుల వడ్రంగి సంఘం జిల్లా అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ బాపూ రమణ కలిసి సృష్టించిన బుడుగు ,రెండు జడల సీత, గిరీశం, అప్పుల అప్పారావు వంటివి గుర్తుకు వస్తే నవ్వకుండా ఉండలేరని ఆయన అన్నారు. కార్యక్రమంలో గున్నేపల్లి భీమశంకరం,కోళ్ల బ్రహ్మాజీరావు, కడలి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్స్ రంగంలో మెండుగా ఉద్యోగ అవకాశాలు

● ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి

తిరుపతి,ఆగష్టు 31 (వార్తాప్రభ) : స్థానిక కరకంబాడి మార్గంలో ఉన్న ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో జాతీయ ప్రభుత్వ సంస్థ డిపార్ట్మెంట్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ వారి ఆర్థిక సహకారంతో చీప్ డిజైన్ మరియు ఐఓటి అప్లికేషన్ అనే అంశాలలో రెండు రోజులపాటు జాతీయ సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా నానో చిప్ సొల్యూషన్స్ సీఈఓ డాక్టర్ హరికృష్ణన్, విశిష్ట ఆహ్వానితుడుగా సెనారిస్ టెక్నాలజీస్ డైరెక్టర్ డాక్టర్ సిరిల్ ప్రసన్న రాజ్ మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి, సదస్సు కన్వీనర్ డాక్టర్ సి.చంద్రశేఖర్ లు జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా ప్రారంభించారు. ఈ సదస్సు అధ్యక్షఉపన్యాసంలో కన్వీనర్ డాక్టర్ సి.చంద్రశేఖర్ మాట్లాడుతూ జాతీయ సంస్థ డిఎస్ఐఆర్ సౌజన్యంతో ఈ జాతీయ సదస్సు జరుగుతోందని ఈ సదస్సుకు సుమారు 100కు పైగా పత్రాలను గాను 60 పత్రాలను సమర్పణకు ఎంపిక చేశారని తెలిపారు. ముఖ్య అతిథి డాక్టర్ హరికృష్ణన్ మాట్లాడుతూ అక్కడమిక్స్ కన్నా వివిధ రంగాలలో విశేష ప్రతిభ, నైపుణ్యం కలవారికి ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని, రాబోయే రోజుల్లో ఎలక్ట్రానిక్స్ రంగంలో గణనీయమైన పురోగతి వల్ల ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని పేర్కొన్నారు. ఇలాంటి సదస్సుల వల్ల ఆయా రంగాల్లో జరుగుతున్న అభివృద్ధి, ఎందులో నైపుణ్యం పెంచుకుంటే మంచి అవకాశాలు ఉంటాయో తెలుస్తుందని మరియు కట్టింగ్ ఎడ్జ్ సాంకేతికతలో పురోగతిపై అవగాహన కలుగుతుందని ఆయన అన్నారు. డాక్టర్ సిరిల్ ప్రసన్న రాజ్ మాట్లాడుతూ ఇండస్ట్రీ మరియు వ్యక్తులతో పరిచయాలు, నెట్వర్కింగ్ ల వల్ల వివిధ అంశాల పట్ల పనితీరును తెలుసుకునే అవకాశాలు ఉంటాయని తద్వారా ఆయా రంగాలలో మరింత పరిశోధనలకు, ఆవిష్కరణలకు మంచి అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చిప్ డిజైన్స్ ,ఐఓటి రంగాలలో గణనీయమైన అభివృద్ధి కనిపిస్తోందని, తత్ససంబంధిత అంశాలలో పట్టును, నైపుణ్యాన్ని సాధించి పారిశ్రామిక అవసరాలను తగ్గట్టుగా తయారుగా ఉండాలని సూచించారు. ఈ సదస్సులో పాల్గొన్న డీన్లు డాక్టర్ ఆజాద్, డాక్టర్ ఈశ్వర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ తారకేశ్వర్ లు జాతీయ సదస్సు కు హాజరైన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. ఈ సదస్సులో భాగంగా నిపుణులచే కీనోట్ సెషన్లు ఏర్పాటు చేసి ఆయా రంగాలలో ప్రస్తుత స్థితిగతులను, అవకాశాలను, సాంకేతిక అంశాలను వివరించారు. అదేవిధంగా టిసిఎస్ కు చెందిన సీనియర్ డిజైన్ లీడ్ అర్జున్ హరినాగ్, తిరుపతి ఐఐటీ కి చెందిన ఆచార్యులు డాక్టర్ ఎన్ .ఎన్. మూర్తి, సెన్సాప్సిక్ కి చెందిన డాక్టర్ శివానంద, ఐఐటీ ఢిల్లీకి చెందిన డాక్టర్ రామ్ గోపాల్ రావు, ఐఐటి తిరుపతి ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్ తదితరులు వివిధ సెషన్స్ లలో తమ పరిశోధనలను, అంశాలను అభ్యర్థులకు విసదీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగికి విధులే మధుర జ్ఞాపకాలు

● సమాచార శాఖ డిడి నాగార్జున



కాకినాడ, ఆగష్టు 31 (వార్తాప్రభ) : ఉద్యోగ జీవితంలో తను నిర్వహించిన బాధ్యతలు మధుర జ్ఞాపకాలుగా మారి వారికి ఎంతగానో గుర్తు చేస్తాయని సమాచార శాఖ డిడి డి నాగార్జున అన్నారు. ఆ కాలంలో ఉద్యోగి తాను నిర్వహించిన విధులే పదేపదే తీయటి జ్ఞాపకాలుగా ఉంటాయన్నారు.కాకినాడ లోని సమాచార శాఖ డిడి కార్యాలయంలో టైపిస్ట్ విధులు నిర్వహిస్తున్న జి స్వరాజ్య కుమారి పదవీ విరమణ సందర్భంగా శనివారం హౌస్ ఆఫ్ ప్రేయర్ పక్కనున్న హాలులో ఆమెకు అభినందన సభను నిర్వహించారు.ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన డిడి నాగార్జున మాట్లాడుతూ స్వరాజ్య కుమారి ప్రతీ విషయాన్ని ఎంతో శ్రద్ధగా ఓపిగ్గా విని తన బాధ్యతలను సకాలంలో నిర్వహించేవారన్నారు. కార్యాలయంలో అందరితోటి కలిసిపోయి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారన్నారు. తనకు అప్పగించిన పనిని సకాలంలో పూర్తిచేసే వారన్నారు. స్వరాజ్య కుమారి నిర్వహించిన బాధ్యత పట్ల ఆమె పనితనాన్ని గుర్తు చేసుకుంటామని నాగార్జున పేర్కొన్నారు. ఆమె శేష జీవితం ఎంతో ఆనందంగా కుటుంబ సభ్యులతో గడవాలని డిడి నాగార్జున ఆకాంక్షించారు. బిషప్ జి విజయరాజు మాట్లాడుతూ తన అక్క స్వరాజ్య కుమారి తొలినాళ్ల నుంచి ఎంతో క్రమశిక్షణ కలిగి అందరితో కలిసి పోయే వారన్నారు. కొద్ది రోజులపాటు ఇబ్బందులు పడినా వాటిని మర్చిపోయి తిరిగి తమలో ఎంతో సంతోషాన్ని నింపినట్లు విజయరాజు చెప్పారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత స్వరాజ్య కుమారి మాట్లాడుతూ తనకు కార్యాలయంలో సహకరించిన సిబ్బంది మేలు మరువలేనన్నారు. తన ఇల్లు మాదిరిగానే కార్యాలయంలో తన బాధ్యతలను నిర్వహించేదాన్నినని తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలని స్వరాజ్య కుమారి చెప్పారు. అనంతరం పదవీ విరమణ చేసిన స్వరాజ్య కుమారిని సమాచార శాఖ సిబ్బంది, బంధువులు పూల మాలలు వేసి శాలువతో సత్కరించి ఆమెపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ వీఆర్వో పెద్దింటి రవి, సమాచార శాఖ సిబ్బంది సిహెచ్ బాబూరావు, పద్మజ, బషీర్, గోపి, లక్ష్మి, నరేష్, అజయ్, సతీష్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బంగే రిఫైన్డ్ అయిల్ ను మార్కెట్ లో విడుదల చేసిన లావణ్య త్రిపాఠి

విజయవాడ,ఆగష్టు 31 (వార్తాప్రభ) : 2004 ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్లో అగ్రగామిగా ఉన్న బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (బంగే ఇండియా), రిఫైన్డ్ సన్ వర్ ఆయిల్ బ్రాండ్, ఫీయోనాను సినీ నటీ లావణ్యా త్రిపాఠి విజయవాడలో ప్రారంభించారు. రిఫైన్డ్ స్కివర్ అయిల్లో పాష్టీకాహారానికి కీలకమైనవవిటమిన్ ఎడిఇలు ఉన్నాయి. అయినప్పటికీ, పాత ప్రక్రియలో ఈ విటమిన్లు గణనీయమైన మొత్తంలో నాశనమువుతాయని, సరైన మొత్తంలో ఆహారాన్ని చేరుకోలేనిని చాలామందికి తెలియదు. దీనిని గుర్తించిన బంగే ఇండియా, కొత్త ఓప్రటియో పార్ములాతో సియోనాను వంటచేయడానికి ఒక అత్యుత్తమ ఎంపికగా ప్రారంభించింది. మార్కెట్లో అందుబాటులో ఉన్న ఇతర సన్ ఫ్లవర్ ఆయిల్స్ లో వంటచేయడం ద్వారా ఆహారంలోకి చేరుకునే విటమిన్లలో పోలిస్తే, ఫీయోనా యొక్క ప్రత్యేకమైన కాన్సెప్ట్ ద్వారా విటమిన్లు 50% ఆధికారికంగా మీ ఆహారానికి చేరుతాయి. ఈ సంవత్సరం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు మార్కెట్లలో పోషకమైన వంట నూనెను ప్రారంభించడంతో బ్రాండ్ తన పరిధిని మరింత విస్తరించింది. ఫీయోనా రిఫైన్డ్ అయిలను ఆంధ్రప్రదేశ్ కు తీసుకురావడం పట్ల తన హర్షం వ్యక్తం చేస్తూ, మిస్టరీ వినయ్ శ్రీవాస్తవ– వైస్ ప్రెసిడెంట్ & బీజెనెస్ హెజ్,బిబిసి, బంగే ఇండియా ఇలా అన్నాడు. "బంగి ఇండియాలో, "శిష్టత భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అత్యుత్తమ నాణ్యత ఉత్పత్తులను అందించాలనే మా నిబద్ధత దృఢంగా ఉంది. ఇది వంట నూనెల్లో అత్యుత్తమ ఎంపికగా ఫియోనా రిసైస్ట్ సన్ ఫ్లవర్ ఆయిల్ ను ప్రారంభించడం ద్వారా నిరూపించబడింది. "ఆంధ్రప్రదేశ్ తెలంగాణాలు సన్ వర్ అయిలేకు కిందు పెద్ద మార్కెట్లు అయినపదుని వినియోగదారుల డిమాండ్ లలో స్థిరమైన పెరుగుదలను చూస్తున్నాయి. ఈ రెండు ముఖ్యమైన మార్కెట్లలో పియోనాను విస్తరించాలనే మా నిర్ణయం వెనుక ఇది ప్రధాన కారణం. పియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ అయిల్ యొక్క ఏ కిష్టమైన ప్రయోజనాలను ఆంధ్రప్రదేశ్ అందించడం మాకు చాలా సంతోషంగా ఉంది.పెరుగుతున్న ఈ మార్కెట్లో దీనికి నుంచి ఆదరణ లభిస్తుందని విశ్వసిస్తున్నారు. ఈ లాంచ్ గురించి మాట్లాడుతూ, ప్రఖ్యాత తెలుగు నటి లావణ్య త్రిపాఠి ఇలా అన్నారు. "ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ లాంటిలో భాగమైనందుడు నాడు చాలా ఆనందంగా ఉంది. నాకు, వంట అనేది నా కుటుంబానికి ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారం అందించడం.ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి ఇంట్లో పియోనా ప్రధాన ఎంపికగా మారుతుందని నేను విశ్వసిస్తున్నన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: తహశీల్దార్ రాజకిషోర్

వీరులపాడు,ఆగష్టు 31 (వార్తాప్రభ) : బంగాళాఖాతం లో ఏర్పడిన అల్పపీడనద్రోణి ప్రభావం తో రాష్ట్రవ్యాప్తంగా భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వీరులపాడు మండల తహశీల్దార్ రాజకిషోర్ గారు మండల ప్రజలను అప్రమత్తం చేశారు. భారీ నుండి అతి భారీ వర్ష సూచన ఉన్న తరుణంలో ఎవరూ ఇంటి నుండి బయటికి రావొద్దని, ప్రయాణాలు వుంటే వాయిదా వేసికోవాలని సూచించారు. వరదనీటి ప్రభావంతో ఇండ్లలోకి నీరు చేరి నిరాశ్రరాయులు అయినవారికి పునరావాస కేంద్రాలకి తరలించి అన్ని సదుపాయాలు కల్పించించటం జరుగుతుందని మండల తహశీల్దార్ తెలిపారు.ప్రతి గ్రామంలో వి ఆర్ వో , వి ఆర్ ఏ లను అప్రమత్తం చేసారు. అల్లూరు గ్రామనికి చెందిన మల్లెల రాఘవేంద్ర రావు s/o వెంకట్రావు , కొండల బాలకృష్ణ s/o నరసింహారావు లు ఉదయం 6:30 గంటలకు ఏనుగు గడ్డ వాగు దాటి పొలం చూడటానికి వెళ్లారు, తిరికి వచ్చే సరికి వాగు పొంగిపొర్లుతుండటంతో వాగు దాటలేని పరిస్థితి ఏర్పడటంతో, గ్రామస్థులు రెవిన్యూ వారికి సమాచారం ఇవ్వడంతో తహశీల్దార్ రాజకిషోర్ గారు అప్రమత్తమై కంచికచర్ల అగ్నిమాపక దళాన్ని పిలిపించారు. ఏనుగు గడ్డ వాగు ఆవల చిక్కుకున్న ఇరువురి యోగక్షేమాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారిని రక్షించే ఏర్పాట్లను దగ్గరుండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. చిక్కుకున్న ఇరువురు దగ్గరలో ఉన్న రంగాపురం చేరుకోవటం తో వారితో ఫోన్ స్వయంగా మాట్లాడి వారి క్షేమం గురించి వాకబు చేశారు. గూడెంమాధవరం గ్రామం వద్ద వాగు పొంగి పొర్లటంతో తహశీల్దార్ పర్యవేక్షించారు.

వాహన దారులకు ఊరట - నూతనంగా పెట్రోల్ బంకుల ప్రారంభోత్సవం - కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్

కృత్తివెన్ను,ఆగష్టు 31 (వార్తాప్రభ) : కృత్తివెన్ను గత ఐదు నెలలుగా పెట్రోలు డీజిల్ వంటి ఇంధనం అందుబాటులో లేక నానా అవస్థలు పడిన లక్ష్మీపురం గ్రామ ప్రజలందరికీ, మరియు వాహన చోదకులు, వాహనదారులకు ఈ వార్త ఆనందాన్ని కలిగించేదే అవుతుంది. ఈరోజు ఉదయం లక్ష్మీపురం గ్రామంలో మరియు హర్ష కాలేజ్ ఎదురుగా హిందుస్థాన్ పెట్రోలియం నూతన పెట్రోల్ బంకును ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించడం జరిగింది. లక్ష్మీపురం లో ఉన్న రెండు బంకులు వేసవికాలంలో మూతపడడంతో ఆక్వా రైతులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడిన సంగతి తెలిసిందే నూతనంగా ప్రారంభించబడిన హెచ్ పి పెట్రోల్ బంక్ తో పాటుగా మరో ఆయిల్ బంక్ ను లక్ష్మీపురం గ్రామంలోనే పోడు గ్రామానికి వెళ్ళు దారిలో ఉన్న మోడు దిబ్బ ప్రాంతంలో ఇండియన్ ఆయిల్ బంక్ ను ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. ఈ

హైడ్రా పరిధిని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలి

-సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏక్ నాథ్ దున్గే

కూకట్ పల్లి,ఆగస్ట్ 31(వార్తాప్రభ): రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన హైడ్రా పరిధిని రాష్ట్రంలోని అన్ని జిల్లాలకూ విస్తరించి,చెరువులు, కుంటలు, నాలలు సహా ప్రభుత్వ భూములనూ పరిరక్షించాలని గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏక్ నాథ్ దున్గే కోరారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నగరంతోపాటు శివార్లలోని జల వనరుల పరిధిలో అక్రమంగా నిర్మించిన కట్టడాలపై రాజకీయాలకతీతంగా హైడ్రా యంత్రాంగం చేపడుతు చర్యలకు ప్రజల నుండి విశేషా ఆదరణ లభిస్తుందని కావున రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ప్రస్తుతం ఓఆర్ఆర్ వరకే ఉన్న హైడ్రా పరిధిని భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని అన్నారు.

ఏళ్ల తరబడి అద్దె భవనాల్లోనే..

కన్నాయిగూడెం,ఆగస్టు 31 :(వార్తా ప్రభ ప్రతినిధి) అధిక శాతం జనాభా వ్యవసాయంపైన ఆధారపడిన జిల్లా ములుగు. ఈ జిల్లాలోని పలు మండలాల్లో రైతులకు సేవలందించేందుకు మండల వ్యవసాయ శాఖ కార్యాలయాలు లేవు. చాలా చోట్ల మండల కేంద్రంలో ఉన్న రైతుల వేదికలు, ఇతర శాఖల భవనాలు, అద్దె భవనాల్లో కార్యాలయాలను కొనసాగిస్తుండటంతో.. ఆయా ప్రాంతాల రైతులకు తిప్పలు తప్పడం లేదు.జిల్లాలోని కన్నాయిగూడెం, ఏటూరునాగారం, తదితర మండలాల్లో వ్యవసాయ శాఖకు శాశ్వత భవనాలు లేకపోవడంతో.. రైతుల సమావేశాల కోసం నిర్మించిన రైతు వేదికల్లోనే కార్యకలాపాలు సాగుతున్నాయి. కన్నాయిగూడెం మండల కేంద్రంలోని రైతు వేదికలోనే విధులు కొనసాగిస్తున్నారు. గతంలో పంచాయతీ కార్యాలయంలో ఈ శాఖ కార్యాలయం ఉండేది. ప్రస్తుతం దీన్ని రైతు వేదికలోకి మార్చారు. మండలంలో మొత్తం 11 పంచాయతీలో 25 గ్రామాలు ఉండగా, వారంతా మండల కేంద్రానికి రావడానికి ఇబ్బందులు పడుతున్నారు.ప్రతి శాఖకు ప్రభుత్వం భవనాలు నిర్మించి ఇస్తుంది. వ్యవసాయశాఖలో మాత్రం ఏళ్లతరబడి ఇతర భవనాల్లోనే ఉంటున్నారు. ఇప్పటికీ శాశ్వత కార్యాలయం ఏర్పాటు చేయాలనే ఆలోచన రావడం లేదు. సబ్‌డివిజన్‌గా ఏటూరునాగారం మారినప్పటికీ భవన నిర్మాణం కోసం అడుగు ముందుకు పడడం లేదు. ఇక్కడ ఏడీఏ స్థాయి అధికారి ఉన్నప్పటికీ.. ఆయనకు ఐటీడీఏలో తాత్కాలికంగా ఒక గదిని ఏర్పాటు చేశారు. ఏటూరునాగారానికి చెందిన రైతు వేదికను మండలకేంద్రానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో నిర్మించారు. దీంతో ఏదైనా సమస్య ఎదురైతే రైతులు అంత దూరం వెళ్లలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతు వేదికను సమావేశాల కోసం నిర్మించినప్పటికీ.. ప్రస్తుతం అన్నింటికీ వేదికలా మారింది. ఊరికి దూరంగా ఉండడంతో అవసరానికి వెళ్లేందుకు అన్నదాతలు ఆసక్తి చూపడం లేదు. గతంలో మార్కెట్ యార్డు, ఐటీడీఏ పీఎమ్ఆర్సీ, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ కార్యాలయంలో నిర్వహించారు. ప్రస్తుతం రైతు వేదికలో కొనసాగుతోంది. కార్యాలయాన్ని మారుస్తూ ఉండటంతో.. రైతులు తమ పనుల కోసం ప్రతిసారి కార్యాలయం ఎక్కడ అని ఊరు మొత్తం తిరగాల్సిన పరిస్థితి నెలకొంది.

వైద్యులు లేరు.. సేవలందవు

చిట్యాల, ఆగస్టు 31 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఇది ఆ ఊరి పెద్దాసుపత్రి. ఒకప్పుడు పేద ప్రజలను అక్కున చేర్చుకొని వైద్య సేవలందించింది. ఇరుగు పొరుగు జిల్లాల నుంచి వచ్చిన ఎంతో మంది గర్భిణులకు పురుడు పోసింది. ఇక్కడ అందించిన సేవలను కథలుగా చెప్పుకుంటూ పుట్టిన పండంటి బిడ్డలను తీసుకొని బాలింతలు, వారి కుటుంబ సభ్యులు సంతోషంగా తమ ఇళ్లకు వెళ్లారు. ఓపికగా వైద్యం అందిస్తూ వైద్యులు ప్రశంసలు పొందారు. ఒకే రోజు అధిక ప్రసవాలు చేసిన ఘనత, ఒకే నెలలో అత్యధిక ప్రసవాలు చేసిన ఘనత, మెరుగైన సేవలు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాల్లో ప్రశంసలు, బహుమతులు అందుకుంది. ప్రస్తుతం వైద్యులు లేక, సిబ్బంది అంకితభావంతో పనిచేయక, సేవలు సరిగా అందక వైద్యం చేయించుకోవడానికి పేద మధ్య తరగతి ప్రజలు భూపాలపల్లి, పరకాల, హనుమకొండ, జమ్మికుంట వంటి ప్రాంతాలకు తరలి వెళ్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా మొదలై, పది పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంగా అనంతరం 30 పడకల ఆసుపత్రిగా, ఇప్పుడు 50 పడకల ఆసుపత్రిగా రూపాంతరం చెందింది. ప్రస్తుత శాసనమండలి సభ్యుడు సిరికొండ మధుసూదనాచారి భూపాలపల్లి శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో దీన్ని ఉన్నతీకరించారు. ఏడేళ్ల క్రితం రూ. 9.6 కోట్లు కేటాయించి నూతన భవనాన్ని నిర్మించారు. పాత భవనం, కొత్త భవనం కలుపుకుంటే 100 పడకల ఆసుపత్రికి సరిపోను సౌకర్యాలు ఉన్నాయి.ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నా వైద్యుల కొరతతో వైద్య సేవలే అందడం లేదు. వారంలో రెండు రోజులు మాత్రమే స్త్రీల వైద్య నిపుణురాలు వచ్చి గర్భిణులకు వైద్య సేవలు అందిస్తున్నారు. పిల్లల వైద్య నిపుణుడు లేకపోవడంతో గర్భిణులు భూపాలపల్లి జిల్లా ఆసుపత్రికి తరలి వెళ్తున్నారు. వ్యయ ప్రయాసలకు ఓర్చి అక్కడే పురుడు పోసుకుంటున్నారు. ఇక ఆసుపత్రి సిబ్బంది గురించి మనం ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. వచ్చిన రోగులను వీరు దుర్భాషలు ఆడిన ఘటనలు ఉన్నాయి. చిట్యాల ఆసుపత్రిలో 19 మంది వైద్యులు విధులు నిర్వహించాల్సి ఉంది. ప్రస్తుతం ఏడుగురు విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో ఇద్దరు తప్ప అందరూ ఒప్పంద పద్ధతిలో నియమితులైన వైద్యులే కావడం గమనార్హం. ఆసుపత్రి అభివృద్ధి సంఘ సమావేశాన్ని తప్పనిసరిగా క్రమం తప్పకుండా ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించి సేవల పురోగతి, సమస్యలపై చర్చిస్తే మార్పు జరిగేందుకు ఆస్కారం ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఉన్న వైద్యులు, సిబ్బందితో ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం. నూతన వైద్యులను తీసుకొచ్చేందుకు మా వంతుగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నాం. వైద్యుల కొరత విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే సరిపడా కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

కోకో, కబడ్డీలో మెరిసిన ఇండో అమెరికన్ వజ్రాలు!!

◆ చిరుత పరుగును మైమరిపించిన రన్నర్స్ ◆ మెడల్స్ మోత మోగించిన వండర్ కిడ్స్

పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 31 (వార్తాప్రభ ప్రతినిధి) ఎన్టిపిసిలోని జడ్పీ పాఠశాలలో ఎస్.జీ. ఎఫ్. 68వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో ఎల్బీనగర్ లోని ఇండో అమెరికన్ పాఠశాల విద్యార్థులు కోకో, కబడ్డీ పోటీలలలో వజ్రాలుగా మెరిశారు. ఈనెల 28వ తేదీన మొదలై 30వ తేదీన ముగిసినటువంటి పోటీలలో కోకో విభాగంలో రాంచరణ్, మల్లిక వర్మ, రవికిరణ్, అలేఖ్యలు విజేతలుగా నిలిచారు. 100 మరియు 600 మీటర్ల రన్నింగ్ పోటీలలో దివ్య, భవ్య ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకుని జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ మేరకు పోటీలలో మెడల్స్ మోత మోగించిన వండర్ కిడ్స్, చాంపియన్స్ ని పాఠశాల డైరెక్టర్ పేరం హేమలత, ప్రిన్సిపల్ శ్రీనివాస్, అభినందించారు. మెడల్స్ రావడానికి విశిష్ట కృషి చేసిన స్కూల్ పిఈటి నర్సింగరావును పలువురు ప్రశంసించారు.

జవహర్ నగర్ పోలీసులు, గణేష్ మండప నిర్వాహకులకు అవగాహన సదస్సు ఏర్పాటు,

జవహర్ నగర్, ఆగస్టు,31:(వార్తా ప్రభ)జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాబోవు గణేష్ చతుర్థి పురస్కరించుకొని గణేష్ మండప ఏర్పాట్లు మరియు నవరాత్రుల పూజ కార్యక్రమాలు శోభాయాత్ర సంబంధించి గణేష్ మండప నిర్వాహకులతో, మున్సిపల్ అధికారుల సమన్వయంతో జవహర్ నగర్ పోలీసులు దమ్మాయి గూడ నందు స్వప్న ఫంక్షన్ హాల్ లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. టి. మహేష్ ఏసీబీ కుషాయిగూడ, సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు, శ్రీనివాసులు డి ఐ, జవహర్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ శివ శంకర్ సీఐ, ఎస్ ఐ లు, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్, దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ప్రజా ప్రతినిధులు మల్లెపూల శ్రీకాంత్, కార్పొరేటర్లు, మీడియా మిత్రులు పాల్గొనడం జరిగింది. పోలీసు వారు గణేష్ మండప నిర్వాహకులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. మండపం స్థాపించే స్థలం వివాదాస్పదమై కాకుండా ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రజల రవాణా సౌకర్యానికి ఇబ్బందికి కలగకుండా ఏర్పాటు చేసుకోవాలని,విద్యుత్ అధికారుల నుంచి పర్మిషన్ తెచ్చుకోవాలని,నాణ్యమైన వైరుతో విద్యుత్ దీపాలు అలంకరించుకోవాలని,మండపం చుట్టూ శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త వేయడానికి డబ్బాలు ఏర్పాటు చేసుకోవాలని, మండపాలు విద్యుత్ , వర్షానికి మరియు అగ్ని ప్రమాదం జరగకుండా వీలు ఉండేలా ఏర్పాటు చేసుకోవాలని, స్విచ్ బోర్డులు కలిగి ఉండాలని, మండపంలో ఏర్పాటు చేయు అఖండ దీపానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని , మండపాల వద్ద ఏర్పాటు చేయు ఫ్లెక్సీలలో తగు నియంత్రణ కలిగి ఉండాలని, మండపంలో ఎప్పుడూ ఒక వాలంటీర్ ఉండే విధంగా చూసుకోవాలని, రాత్రి సమయంలో ఇద్దరికీ తక్కువ కాకుండా ఉండాలని, పూజకు వచ్చే మహిళలకు మరియు పిల్లలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, ఇతరులకు ఇబ్బందిగా కలగకుండా సౌండ్ సిస్టం ఏర్పాటు చేసుకొని, భక్తి సంబంధమైన పాటలతోనే పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని, రాత్రి 10 గంటల తర్వాత శబ్దం చేయకుండా సిస్టం క్లోజ్ చేయాలని, గణేష్ మండపం వద్దకు ఎవరైనా విఐపి వచ్చే విషయాన్ని తెలియచేయాలని, ఏమైనా ముఖ్యమైన కార్యక్రమాలు నిర్వహిస్తే అట్టి విషయాన్ని ముందుగానే తెలియచేయాలని, నిమజ్జనం చేయు తేదీ మరియు చెరువు స్థలాన్ని, శోభాయాత్ర మార్గాన్ని ముందుగానే తెలియచేయాలని తగు సూచనలు చేశారు. పేపర్ బ్లోయింగ్ నిషేధమని తెలుపుతూ శోభాయాత్ర సమయంలో ఇతర మతాలకు సంబంధించిన చర్చిలు మసీదులు వచ్చినప్పుడు వారితో సమన్వయంతో ఉంటూ ఎటువంటి శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా నడుచుకోవాలని సూచించారు. వినాయక మండపాల వద్ద ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు చేపట్టవద్దని తెలిపారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు పూర్తి విషయం తెలియకుండా తప్పుడు సమాచారంని సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ శాంతి భద్రతలకు కారణమైతే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒకరికొకరు సమన్వయంతో భక్తిశ్రద్ధలతో గణేష్ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఏ చిన్న సంఘటన జరిగిన పోలీసులకు తెలియజేయాలని అన్నారు.

విద్యాసంస్థలు విద్యను వ్యాపార దృక్పథంతో కాక మహోన్నత వ్యక్తులను తయారు చేసే సంస్థలుగా ఎదగాలి

◆ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి

శేరిలింగంపల్లి,ఆగస్టు 31 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్,పరిధిలోని నలగండ్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్లూసమ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ తో కలిసి పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి.. వారి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యను అందించడం అనేది చాలా గొప్ప విషయం అని స్కూల్ ఏర్పాటు చేసిన డైరెక్టర్ కిరణ్ కుమార్,పవన్ కు అభినందనలు తెలియజేశారు, పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తూ,విద్యతో పాటు సంస్కృతి,సంప్రదాయాలను, ఇప్పటి నుండే నేర్పించాలని కోరారు,విద్యను వ్యాపారంగా కాకుండా ఒక ఉన్నతమైన సేవలా భావించి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు, విద్యార్థులలో ఏదైనా చేయగలం, సాధించగలం అనే నమ్మకాన్ని కలిగించాలని ఉపాధ్యాయులకు తెలియజేసారు,అభివృద్ధి చెందుతూ పలు శాఖలను ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం సిబ్బంది, అదేవిధంగా తల్లిదండ్రులు, విద్యార్థిని,విద్యార్థులు, స్థానిక నేతలు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు

శేరిలింగంపల్లి,ఆగస్టు 31 (వార్తాప్రభ):మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం చందన డాన్స్ అకాడమీ విశాఖపట్నం నాట్య గురువు కూచిపూడి నాగ చందన శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. శుక్లాం భరధరం ,మూషిక వాహన,భావములోన, తాండవ నృత్యకారి,మహాలక్ష్మి అష్టకం,తారంగం,నృత్యతి, చిన్ని శిశివు,శివ పంచాక్షర స్తోత్రం, భజమానస,ఝెనుత శబ్దం,మంగళం అంశాలను కళాకారులూ శ్రీనిధి,సంహిత, వేదశ్రీ,కుషిత,శాన్వి కృష్ణ, సహస్ర,రమ్య,వాసు,పర్ణిక, నయన,లాస్య,పల్లవి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

భారీ వర్షాల కారణంగా నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

◆ పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

తొర్రూర్ ఆగస్టు 31 (వార్తా ప్రభ)తెలంగాణ రాష్ట్రంలో వాతావరణ కేంద్రం భారీ వర్షాల మూలంగా రెడ్ అలర్ట్ ప్రకటించినందున, నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం తొర్రూరు కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలు, నీటి చెరువుల వద్దకు గాని, వాగుల వద్దకు గాని, వెళ్ళవద్దని, ఇంటి పక్కన తడిసిన మట్టి గోడలు , కరెంటు స్తంభాలు, ప్రమాదానికి నిలయంగా ఉన్న చెట్ల క్రింద, ఉండవద్దని, పాత గోడల ఇండ్లలో నిద్రించ వద్దన్నారు. అత్యవసరం అయితే తప్ప ఇంటి నుండి బయటికి వెళ్ళవద్దని ఆమె తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని మండలాల్లో ఉన్న ప్రభుత్వ అధికారులు, అటు పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాలను పర్యవేక్షిస్తూ గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ప్రమాదాలు జరగకుండా, ప్రజలకు సూచనలు చేస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని వారు సూచించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధుల పట్ల, ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని, దోమలు ఈగలు క్రిమి కీటకాలు నివాసం ఏర్పరచుకోకుండా ఇంటి చుట్టు ప్రక్కల మురికి నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,, కాచి వడబోసిన మంచి నీటిని త్రాగాలని, ఆమె తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లో ప్రజలకు ఏ ఆపద వచ్చిన, అనునిత్యం వారికి వెన్నంటే ఉంటానని, ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న విద్యుత్ తీగలు



శేరిలింగంపల్లి,ఆగస్టు 31 (వార్తాప్రభ):విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యుత్ వైర్లు ఇండ్లకు ఆనుకొని కిందకు వేలాడుతున్నాయి.ధీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వర్షా కాలం కారణంగా ప్రమాదాలను నివారించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకొని వైర్లను సరిచేయాలని కోరుతున్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్, మక్త మహబూబ్ పేట్ గ్రామం లో విద్యుత్ వైర్లు ఇండ్లకు ఆనుకొని కిందకు వేలాడుతున్నాయి.. ప్రజలు ప్రమాదాల భారిన పడక ముందే సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పదవి విరమణ చేసిన జవహర్ నగర్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి,

ఘనంగా సన్మానించిన మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,

జవహర్ నగర్, ఆగస్టు,31:(వార్తా ప్రభ)జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న తాజ్ మోహన్ రెడ్డి పదవి కాలం నేటితో ముగియడంతో శనివారం రిటైర్మెంట్ అయ్యారు. మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్లో జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కమిషనర్ చేసిన సేవలను గుర్తు చేస్తూ వారి రిటైర్మెంట్ జీవితాన్ని సంతోషంగా గడపాలని కోరుకుంటూ ఘనంగా సన్మానించారు. అనంతరం నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ ప్రవీణ్ రెడ్డికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, లలిత యాదవ్, పల్లపు రవి, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, సంగీత రాజశేఖర్, కో-ఆప్షన్ సభ్యులు శ్వేతా ముఖేష్, మహమ్మద్ నూరుద్దీన్ ఫారూఖ్, పలువురు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎడిటోరియల్

కర్ణాటకలో సీఎం మార్పు..? అప్పుడే మొదలైన కాంగి'రేసు'

దక్షిణాదిలో కాంగ్రెస్ పార్టీ బీజేపీపై ఘన విజయం సాధించిన రాష్ట్రం కర్ణాటక. సిద్ధరామయ్య, డీకే శివకుమార్ వంటి వారి నాయకత్వంలో.. కాంగ్రెస్ కర్ణాటకను హస్తగతం చేసుకుంది. అయితే, కర్ణాటక నేతలంటేనే వారిచుట్టూ కేసుల ఉచ్చు ఉంటుంది. యడియూరప్ప, కుమారస్వామి, సిద్ధరామయ్య, డీకే శివకుమార్.. ఇలా అందరూ రాజకీయ ప్రేరేపిత కేసుల్లో చిక్కుకున్నవారే. తాజాగా సిద్ధరామయ్యను ముడా స్కామ్ వెంటాడుతోంది. కోల్పోయిన భూమికి గాను పరిహారంగా మైసూర్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (ముడా) నుంచి విలువైన భూమిని సిద్ధు భార్య పొందారనేది ఈ కేసు. దీనికితోడు వాల్మీకి కార్పొరేషన్ స్కాం. దీంతో సిద్ధును కాంగ్రెస్ అధిష్ఠానం తప్పిస్తుందనే ఊహాగానాలు మొదలయ్యాయి. ముడా స్కాంలో ఆయనపై విచారణకు గవర్నర్ అనుమతివ్వడంతో కథ మలుపుతిరిగింది.కర్ణాటకలో ముడా, వాల్మీకి కార్పొరేషన్ స్కాంలే కాక.. మరోటి కూడా సిద్ధు మెడకు చుట్టుకుంటోందా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అదే.. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు చెందిన ట్రస్ట్ సిద్ధార్థ విహారకు రాష్ట్ర ప్రభుత్వం అప్పనంగా 5 ఎకరాలు కేటాయించడం. బెంగళూరుకు సమీపంలోని హైటెక్ డిఫెన్స్ ఏరోస్పేస్ పార్క్ లో కర్ణాటక ఇండస్ట్రియల్ ఏరియా డెవలప్‌మెంట్ బోర్డు భూమి ఇది. దీనిని పొందేందుకు ఖర్గే కుటుంబం ఏరోస్పేస్ ఆంత్రప్రెన్యూర్ గా మారిందని బీజేపీ ఆరోపిస్తోంది. ఇది ప్రజా సౌకర్యాల కోసం ఉద్దేశించిన భూమి అని.. ఎస్సీ కోటా కింద పొందారని చెబుతోంది. సిద్ధార్థ విహార ట్రస్ట్ ట్రస్టీలుగా ఖర్గే ఆయన భార్య రాధాభాయ్, కుమారులు ప్రియాంక్ ఖర్గే, రాహుల్ ఖర్గే, అల్లుడు, గుల్బర్గా ఎంపీ రాధాకృష్ణ కావడం గమనార్హం.ఇక వాల్మీకి కార్పొరేషన్ లో రూ.187 కోట్ల కుంభకోణంలో ఎమ్మెల్యేలు, మంత్రులకు కూడా ఇందులో లింకులున్నాయని బీజేపీ అంటోంది. దీంతో ఈడీ, సీబీఐ, సిట్ అధికారులు కర్ణాటక వ్యాప్తంగా సోదాలు నిర్వహించారు. దీంతో కార్పొరేషన్ సూరింటెండెంట్ చంద్రశేఖరన్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. విపక్షాల ఒత్తిడితో సీఎం సిద్ధరామయ్య విచారణకు సిట్ వేశారు. కాగా, తెలంగాణలోనూ వాల్మీకి కార్పొరేషన్ స్కాం ప్రకంపనలు రేపుతోంది. రూ.180 కోట్లలో లోక్ సభ ఎన్నికలకు ముందు హైదరాబాద్ లోని 9 బ్యాంక్ అకౌంట్లకు 45 కోట్లు బదిలీ అయ్యయాని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది.కర్ణాటక గవర్నర్ ఇప్పటికే సీఎంపై విచారణకు ఆదేశించి ఉండడంతో ఆయనను తప్పిస్తారనే ప్రచారం జరుగుతోంది. ఆ రాష్ట్రంలో ఎప్పుడేం జరుగుతుందో అర్థంకాని పరిస్థితి నెలకొంది. వాస్తవానికి గత ఏడాది మే నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం అనంతరం కర్ణాటక సీఎం పదవి కోసం సిద్ధు, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పోటీ పడ్డారు. అధిష్ఠానం అహింద సిద్ధాంతకర్త, బీసీ నాయకుడు అయిన సిద్ధును రెండున్నరేళ్లు, శివకుమార్ రెండున్నరేళ్లు సీఎంగా ఉండేలా ఒప్పందం చేసింది. కానీ, ఏడాదిన్నర లోపే ఇప్పుడు దిగిపోవాల్సిన పరిస్థితి వస్తోందా? అనిపిస్తోంది. అయితే, డీకే తో పాటు హోం మంత్రి పరమేశ్వర కూడా సీఎం పదవికి పోటీ పడుతున్నారు. తనవర్గం వారిచేత పరమేశ్వర ఈ మేరకు ప్రకటనలు ఇప్పిస్తున్నారు.

జలమయమైన రెడ్డిగూడెం గ్రామం.

ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం ఆగస్టు 31 :(వార్తా ప్రభ ప్రతినిధి) మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలం రెడ్డిగూడెం గ్రామము గత కొన్నిరోజులు గా కురుస్తున్న వర్షానికి జలమయం అయ్యింది. శనివారం నాడు వర్షం ఉగ్రరూపం దాల్చడంతో నీరు వరదలయి పారి ఇళ్లల్లోకి చేరటంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు.స్థానిక దళితవాడ కు అతి సమీపంలో ఉన్న కోతుల వాగు పొంగిపోర్లి నీరు ఇండ్లలోకి చేరింది. ప్రజలు వెంటనే అప్రమత్తం అయ్యి సురక్షిత ప్రాంతాలకు చేరారు.ఈ వర్షానికి ఆస్తి నష్టం జరిగిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు .

ఆకురాయి "కష్టాలు"

వజ్రంగా మారేందుకు
వచ్చునోయి! కష్టాలు
గురుదేవుల రీతిలో
దిద్దునోయి! జీవితాలు
ప్రతిభ వెలికి తీసేందుకు
సాయపడును పరీక్షలు
కావు కావు శత్రువులు
మేలు చేసే మిత్రులు
కష్టాల్లో నిబ్బరము
ఎంతైనా అవసరము
చేయనోయి అద్భుతము
బ్రతుకు అగును ఉన్నతము
చుట్టాల్లా కష్టాలు
పలకరించిపోతాయి
శ్రమైక జీవనానికి
నిర్వచనం చెపుతాయి
ఆకురాయి కష్టాలు
మెరుగు దిద్దు నేస్తాలు
రాటుదేలేలా మనలను
చేయునట్టి సాధనాలు

-గద్వాల సోమన్న
9966414580

శ్రావణ్ షిప్పింగ్ కంపెనీలో ప్రమాదం.... ఐదుగురికి తీవ్ర అస్వస్థత

గాజువాక ,ఆగస్టు 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రావణ్ షిప్పింగ్ కంపెనీలో కెమికల్ పౌడర్ లీక్ కావడంతో పనిచేస్తున్న కార్మికులు తీవ్రంగా అస్వస్థతకు గురయ్యారు. తోటి కార్మికులు వెంటనే వీరిని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఐదుగురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు కార్మికులు తెలిపారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే గణబాబు ఇతర అధికారులు ఆసుపత్రిలో కార్మికులను పరామర్శించారు. ఇదిలా ఉండగా వారం రోజులు క్రితం ఇదే సంస్థలో ప్రమాదం జరిగి ఓ కార్మికుడు మృతి చెందాడు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని భద్రత విషయంలో నిర్లక్ష్యంగా ఉంటున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు.గాజువాక సింహగిరి హాస్పిటల్ కి సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీవెళ్లారు. శ్రావణ్ షిపింగ్ లో గాయపడిన వారిని పరిస్థితి గురించి డాక్టర్ని, బంధువులను అడిగి తెలుసుకున్నారు.

జోరు వానలకు51 వ డివిజన్ లో కొండప్రతాల్లో రెండిళ్లు ధ్వంసం

■ తొమ్మిది కుటుంబాలను పునరావాస కేంద్రానికి తరలింపు

విజయవాడ పశ్చిమ ఆగస్టు 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడలో జోరు వానలకు జనజీవనం అతలాకుతలం అయింది. రెండురోజుగా కురుస్తున్న భారీ వర్షాలకు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కొండప్రతాల్లో కొన్ని ఇళ్ళు జారిపడ్డాయి.శుక్రవారంనుంచి ఎడతెరగని వర్షాల వల్ల పితాని అప్పలస్వామి వీధి కొండపైన తెల్లవారుజామున రెండున్నర గంటలకు ఎరుసు నీలమ్మ కు చెందిన ఇల్లు తెల్లవారుజామున కూలిపోవడంతో మరియు రాజగిరి వారి వీధిలో కొండపైన ఇంకో ఇల్లు కూలిపోవడంతో స్థానిక కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ వెంటనే ఎమ్మార్వో ఇంతియాజ్ కి విఆర్ఓలు జయరాజు, మరియు వెన్నెల కి మున్సిపల్ అధికారులకు ఇంజనీరింగ్ విభాగం వారికి శానిటేషన్ విభాగం వారికి సమాచారం అందించారు.

వారిని అప్రమత్తం చేసి పొద్దున్నే 6 గంటలకు వర్షం లో కూడా వారిని ఘటనా స్థలానికి తీసుకువచ్చి నిర్వాసితులైన 9 కుటుంబాలను విద్యార్థులకు లేబర్ కాలనీకి తరలించి అక్కడ వారికి ఆశ్రయం కల్పించారు. అలాగే ఇల్లు కూలిపోయిన చోటలను మట్టిని తొలగించేలా తదుపరి చర్యలు తీసుకోవడం జరిగింది. అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని రాజేష్ కోరారు. కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ తో పాటు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సచివాలయం సిబ్బంది శానిటేషన్ సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

జలదిగ్బంలో పండిట్ నెహ్రూ బస్టేషన్

■ బస్టేషన్ చరిత్రలోనే ఇది కనీవినీ ఎరుగని సంఘటన

విజయవాడ పశ్చిమ ఆగస్టు 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడలో పండిట్ నెహ్రూ బస్టేషన్ జలదిగ్బంలో చిక్కుకున్న సంఘటన చోటు చేసుకుంది. బస్టేషన్ చరిత్రలోనే ఇది అరుదైన సంఘటన ఎరైవల్ ప్లాట్ ఫారం వైపున్న ఆటోస్టాండ్ నీట మునిగింది. అక్కడ నుండి వానినీటి ప్రవాహం వరదలా పారింది. "వై స్క్రీన్" వెనుక భాగంలో ఆర్టీసీ వారు భారీ పార్సిల్స్ గోదాం గా వినియోగిస్తున్నారు.ఐతే శనివారం ఉదయం ఆటోస్టాండ్ వైపునుండి వచ్చిన వానినీటి వరవడి బస్టాండ్ లోకి చొరబడి జలమయమయ్యాయి. దాంతో పార్సిల్స్ జలదిగ్బంలో చిక్కుకున్నాయి. అంతే గాకుండా తెనాలి నాన్ స్టాప్ వద్దున్న షిర్డీ క్యాంటిన్ వరకూ వాన నీరు పరవళ్ళు తొక్కాయి. ఇదిలావుండగా సిటీ బస్టాండ్ వైపున్న హైదరాబాద్ బస్టాప్ ఏరియా మొత్తం నీట మునిగి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

వర్షపు నీటిలో చిక్కుకున్న కుటుంబాలకు భోజనాలను అందజేసిన కార్పొరేటర్ రత్నకుమారి

■ మోకాలి లోతు నీటిలో తిరుగుతూ భోజనం ప్యాకెట్లు అందజేసిన దుర్గారావు

విజయవాడ పశ్చిమ ఆగస్టు 31 :(వార్తా ప్రభ ప్రతినిధి) గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మోకాలి లోతున రోడ్లపై నీరు నిలవడంతో బయటకు వచ్చేందుకు వీల్లేక వర్షపు నీటిలో చిక్కుకున్న పలు కుటుంబాల వారికి విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ ఆదేశాల మేరకు 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి, తెలుగుదేశం నాయకులు దుర్గారావు దంపతులు భోజన ప్యాకెట్లను అందజేశారు. శనివారం 44వ డివిజన్ లోని లేబర్ కాలనీ లోని ఆరు బిల్డింగుల వారికి, అలాగే ఇళ్లను వర్షపు నీరు చుట్టుముట్టిన కుటుంబాల వారికి కార్పొరేటర్ రత్నకుమారి, తెలుగుదేశం నాయకులు మైలవరపు దుర్గారావు భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రత్నకుమారి, దుర్గారావు మాట్లాడుతూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ ఎప్పటికప్పుడు ఇక్కడి పరిస్థితిని సమీక్షిస్తున్నారని, ఆయన ఆదేశాల మేరకు తాము చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భారీ వర్షాల వల్ల డివిజన్లోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయని చెప్పారు. వర్షపు నీరు చుట్టుముట్టిన కుటుంబాల వారికి భోజనం తో పాటు సాయంత్రం పూట టిఫిన్ కూడా అందజేస్తున్నామని చెప్పారు. అలాగే సురక్షితంగా ఉండేలా ప్రజలు జాగ్రత్తలు వహించాలని కోరారు. ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా వర్షాలు డివిజన్లోని లోతట్టు ప్రాంతాలను జలమయం చేశాయని అన్నారు. వర్షపు నీరు బయటకు పోయేలా కార్పొరేషన్ సిబ్బందితో కలిసి ప్రయత్నాలు చేస్తున్నట్లు వివరించారు. ఇక్కడ పరిస్థితిని విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరి కూడా ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు హరికృష్ణ, పెద్ది సాయి, నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుజనా ఆదేశాలతో జోరువాన బాధితుల సహాయక చర్యలకు కదిలిన కార్యాలయ సిబ్బంది

విజయవాడ పశ్చిమ ఆగస్టు 31 :(వార్తా ప్రభ ప్రతినిధి) పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, సుజనా ఫౌండేషన్ సభ్యులు ఎన్డీయే కూటమి నాయకుల సహకారంతో భారీ వర్షంలోనూ శనివారం తమ సేవలను అందించారు.గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పశ్చిమ లోని రాజా రాజేశ్వరి పేట, ఊర్మిళ నగర్, ప్రియదర్శిని కాలనీ, ఇందిరాగాంధీ కాలనీ, హెచ్ బి కాలనీలతోపాటు అనేక ప్రాంతాల్లో వర్షపు నీరు ఇళ్లలోకి చేరింది. ఇళ్లలోని ఫర్నిచర్ ఇతర సామాగ్రి తడచి వంట చేసుకోవడానికి కూడా అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సుజనా ఆదేశాలతో అనేక వందల మందికి భోజన ప్యాకెట్లను శనివారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, సుజనా ఫౌండేషన్ సభ్యులు, భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సమస్యాత్మక ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేసి ధైర్యం చెప్పారు. గత వైసిపి పాలకులు అవుట్ ఫాల్ డ్రెన్లను ఆధునీకరించకపోవడం వల్లనే ఇలాంటి దుస్థితి ఏర్పడిందన్నారు. ఎమ్మెల్యే సుజనా త్వరలోనే టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి నూతన డ్రెయిన్ల నిర్మాణానికి శ్రీకారం చుడతారన్నారు. పశ్చిమ ప్రజలకు ఎల్లవేళలా ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది అండగా ఉంటామని హామీ ఇచ్చారు.జోరు వానలోనూ భోజన ప్యాకెట్లను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే సుజనాకు పశ్చిమ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, సుజనా ఫౌండేషన్ సభ్యులు, వీరమాచనేని కిరణ్, చింతా బాబి, మంతెన తరుణ్, నాయకులు బోగవల్లి శ్రీధర్, బి ఎస్ కే పట్నాయక్, అవ్వారు బుల్లబ్బాయి, దొడ్ల రాజా, ప్రదీప్, ఉమాకాంత్, పచ్చిపులుసు ప్రసాద్ , మహేష్, ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పింఛన్ పంపిణీ కార్యక్రమంలో జనసేన నాయకులు

నంగం, ఆగస్టు 31 (వార్తప్రభ): ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి నలిశెట్టి శ్రీధర్ ఆదేశాల మేరకు నంగం గ్రామంలో అవ్వ, తాతలకు మరియు వికలాంగులకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. జనసేన సీనియర్ నాయకులు మావిళ్ళ ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్రంలోఎన్నడు లేని విధంగా 1వ తేదీకి ముందుగానే పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం హర్షణీయమని ఆయన అన్నారు. సంగం గ్రామంలో ఉదయం 6 గంటల నుంచి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిర్విరియంగా పెన్షన్లు ఇవ్వడం జరిగిందని గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసిన మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకటవ తేదీ ఆదివారం వస్తుంది అని ముందుగానే 31వ తేదీ శనివారం పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆయన మంచి హృదయముతో ముందు రోజు పెన్షన్లు పంపిణీ చేయడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మదన్ కుమార్ యాదవ్, కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గా ఘాట్ రోడ్లో రాకపోకలు నిలిపివేత

విజయవాడ పశ్చిమ ఆగస్టు 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి అధికారులు దుర్గా ఘాట్ రోడ్డులో శనివారం రాకపోకలు నిషేధించారు.గత 2 రోజులుగా తీవ్ర వర్షము పడుట కారణముగా ఘాట్ రోడ్ నందు కొండ చరియలు విరిగి పడుతున్నందున భక్తుల భద్రత దృష్ట్యా ఘాట్ రోడ్ నందు భక్తులకు మరియు భక్తుల వాహనములకు ప్రవేశం నిలుపుదల చేశారు. తీవ్ర వర్షముల వలన మరియు నగరంలో కూడా ఆంక్షలు నడుస్తున్నందున భక్తులు అమ్మవారి దర్శనమునకు లిఫ్ట్ మార్గం వైపు పరిమిత సంఖ్యలో మాత్రమే అనుమతించాలని అధికారులు నిర్ణయించారు.యావన్మంది భక్తులు ఈ విషయం ను గమనించి దేవస్థానం వారితో సహకరించాలనిడిప్యూటీ కలెక్టర్ ,కార్యనిర్వాహణాధికారికే ఎస్ రామారావు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

భారీ వర్షాలపై ఎన్డీయేకూటమి ఎమ్మెల్యే ఎమ్మెల్యే సుజనా చౌదరి అధికారులతో సమీక్ష

విజయవాడ పశ్చిమ ఆగస్టు 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)శుక్రవారం నుంచి ఎడతెరిపి లేకుండా కుండ పోతగా కురుస్తున్న భారీ వర్షాలపై పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) శనివారం అత్యవసర సమీక్ష నిర్వహించారు.తుఫాను నేపథ్యంలో ఎన్టీఆర్ , కృష్ణాజిల్లాల పరిస్థితులపై జిల్లా కలెక్టర్ సృజన, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర, పశ్చిమ నియోజకవర్గ తాసిల్దార్ ఇంతియాజ్ పాషా, ఇతర అధికారులతో సుజనా చౌదరి మాట్లాడారు. నాగార్జున సాగర్, పులిచింతల, ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి వేయడంతో, ప్రకాశం బ్యారేజీ లోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతుంది. ప్రకాశం బ్యారేజ్ గేట్లు ఎత్తిన నేపథ్యంలో దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ సృజనకు ఎమ్మెల్యే సుజనా ఆదేశాలు జారీ చేశారు.మ్యాన్ హెూల్, కరెంటు తీగలు, తెగిపడే ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. అన్ని శాఖలు అలర్ట్ గా ఉంటూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అన్నా తుఫాను ప్రభావం తీవ్రంగా ఉంటుందనె సమాచారం ఆందోళన కలిగిస్తుందని ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు, కార్యకర్తలు సహాయక చర్యల్లో పూర్తి సహకారం అందించాలన్నారు. పశ్చిమ లోని కొండ ప్రాంత, లోతట్టు ప్రాంతాలలో నివసించేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పశ్చిమ ప్రజలకు ఏ అవసరం వచ్చినా ఎన్డీయే కార్యాలయం అండగా ఉంటుందని తెలిపారు.

అలువాల గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, ఏర్పాటు చేయాలి - సీపీఐ

గోనెగండ్ల.ఆగస్టు 31.(వార్తాప్రభ ప్రతినిధి) : గోనెగండ్ల మండల పరిధిలోని అలవాల గ్రామంలో సీసీ రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి కుర్వ నాగప్ప మాట్లాడుతూ పాత సిసి రోడ్లను పరిశీలించాలన్నారు. గత 30 సంవత్సరాలు కాలంలో వేసిన సిసి రోడ్లు పాడై పోయినవని, డ్రైనేజీలు, ఏర్పాటు చేయాలని , వర్షాలు వచ్చినప్పుడు, వర్షపు నీరు, ఇండ్ల లోపలికి ప్రవేశిస్తాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి అధికారులు అలవాల గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేసి, గ్రామాల్లో ప్రజలు రోగాల బారి నుండి కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వీరేషు ,ఈరన్న ,నాగేషు దుబ్బన్న, వెంకటేశ్వర్లు ,రంగన్న, తదితరులు, పాల్గొన్నారు.

అమరావతి డీపీఆర్....

విజయవాడ, ఆగస్టు 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఏపీలో కూటమి ప్రభుత్వం అమరావతి రాజధానిపై దృష్టి పెట్టింది. ఇప్పటికీ అక్కడ జంగిల్ క్లియరెన్స్ పనులు జరుగుతున్నాయి. కొద్ది రోజుల్లో అమరావతి యధా స్థానానికి రానుంది. మరోవైపు అక్కడ నిర్మాణాల విషయంలో నిపుణులు అధ్యయనం చేశారు. అవి పనికొస్తాయా? లేకుంటే పునర్నిర్మాణం జరపాలా? అన్నది తేలాల్సి ఉంది. మరోవైపు డిసెంబర్ నుంచి అమరావతి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభిస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్ర బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయలు కేటాయించారు. ప్రపంచ బ్యాంకు బృందం వచ్చి పరిశీలించింది. అక్టోబర్లో ఈ నిధుల విడుదలకు మార్గం సుగమం అయ్యింది. ఇదే సమయంలో అమరావతి రాజధానిని అనుసంధానిస్తూ రోడ్డు, రవాణా మార్గాన్ని మరింత మెరుగుపరచాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. పలు రైల్వే లైన్లను అనుసంధానిస్తోంది. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంది. భూ సేకరణ నుంచి నిర్మాణం వరకు బాధ్యతలను నేషనల్ హైవే అథారిటీ తీసుకోనుంది. మరోవైపు అమరావతి రాజధాని నిర్మాణం తో పాటు విజయవాడ, గుంటూరు జంట నగరాల అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా విజయవాడ- గుంటూరు నగరాలకు కేంద్రం ఇప్పటికే రెండు వేల కోట్ల రూపాయలు మంజూరు చేసింది. హైదరాబాద్ కు ధీటుగా జంట నగరాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నిస్తోంది.ప్రధానంగా గుంటూరు కార్పొరేషన్.. గ్రేటర్ గా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. గుంటూరు రూరల్ పరిధిలోని మండలాలను కలుపుతూ.. గ్రేటర్ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని భావిస్తోంది. దీనిపై కసరత్తు ప్రారంభమైంది. తాజా ప్రతిపాదనల మేరకు గుంటూరు కార్పొరేషన్ లో 8 మండలాల పరిధిలోని 39 గ్రామాలను విలీనం చేయనున్నట్లు తెలుస్తోంది. ఆయా పంచాయతీల్లో స్థానిక ప్రజాప్రతినిధుల పదవీకాలం పూర్తయిన తర్వాత వాటిని గ్రేటర్ గుంటూరులో కలపనున్నారు.ప్రధానంగా గ్రేటర్ గుంటూరులో మేడికొండూరు మండలంలోని పేరేచర్ల, దోకిపర్రు, ఫిరంగిపురం మండలంలోని అమీనాబాద్, చేబ్రోలు మండలంలోని నారాకోడూరు, గొడవర్రు, గుండవరం, ప్రత్తిపాడు మండలంలోని చిన్న కొండ్రుపాడు, యనమదల, ఈదుల పాలెం కలవనున్నాయి. మరోవైపు తాడికొండ, వట్టి చెరుకూరు, పెదకాకాని, గుంటూరు రూరల్ మండలాలు గ్రేటర్ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేర్చేందుకు ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి.అమరావతి రాజధాని లో నవ నగరాలు నిర్మించాలన్నది చంద్రబాబు ప్లాన్. అందుకు అనుగుణంగా పనులు చేపట్టనున్నారు. అదే సమయంలో విజయవాడ- గుంటూరు నగరాలను అభివృద్ధి చేస్తే.. ఈ ప్రాంతం ప్రపంచానికే తలమానికమైన నగరాలు రూపొందుతాయి. పెట్టుబడుల స్వర్గధామం గా నిలుస్తాయి. ఆదిశగా చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. తాజా ప్రతిపాదనలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి డి ప ఆర్ తో కేంద్రంతో సంప్రదింపులు జరుపుతోంది. కచ్చితంగా అమరావతికి అనుసంధానంగా జంట నగరాల అభివృద్ధికి అవకాశం కలుగుతుంది. అదే జరిగితే ప్రపంచపుటల్లో అమరావతి రాజధాని ప్రత్యేకత సొంతం చేసుకోవడం ఖాయం.

ఐపీఎస్ ల ధిక్కార స్వరం

గుంటూరు, ఆగస్టు 31 :(వార్తా ప్రభ ప్రతినిధి) వైసిపి హయాంలో కొందరు సీనియర్ ఐపీఎస్ అధికారుల వ్యవహార శైలి వివాదాస్పదంగా మారింది. అప్పట్లో విపక్షాలను టార్గెట్ చేసిన తీరు అభ్యంతరకరంగా ఉండేది. సాధారణంగా ప్రభుత్వానికి అధికారులు అనుకూలంగా వ్యవహరిస్తారు. కానీ గత ఐదేళ్లుగా కొందరు అధికారులు అతిగా ప్రవర్తించారు. ప్రభుత్వ పెద్దల ప్రాపకం కోసం అధికారాన్ని దుర్వినియోగం చేశారు. అటువంటి వివాదాస్పద ఐపిఎస్ అధికారులకు చంద్రబాబు సర్కార్ పోస్టింగులు ఇవ్వకుండా వెయిటింగ్ లో ఉంచింది. వీరు సాధారణంగా డీజీపీ కార్యాలయంలో ఎటువంటి విధులు లేకుండా ఉంటారు. వస్తే కార్యాలయానికి వస్తారు.. లేకపోయినా అభ్యంతరం ఉండేది కాదు. అయితే ఇలా వెయిటింగ్ లో ఉన్న ఐపీఎస్ అధికారులు బెంగళూరు వెళ్లి జగన్ ను కలిశారు. ఇది కూటమి ప్రభుత్వం ఆగ్రహానికి కారణమైంది. అందుకే రెగ్యులర్ గా డిజిపి కార్యాలయానికి వెళ్లి వెయిటింగ్ లో ఉన్న అధికారులు హాజరు నమోదు వేయాలని డీజీపీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీనిపై పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. తెలంగాణకు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి ఒకరు బాహాటంగానే వ్యాఖ్యానించారు. ఇది రాజకీయ కక్షపూరిత చర్యగా అభివర్ణించారు. అయితే గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఎంతోమంది ఐపీఎస్ అధికారులను వైసీపీ ప్రభుత్వం పక్కన పెట్టిందని.. కొంతమంది అధికారులు రాజకీయ నేతలుగా మారారని.. అప్పుడు ఎందుకు మాట్లాడలేదని టిడిపి నేతలు ప్రశ్నించడంతో.. వివాదాస్పద అంశంగా మారింది. అయితే డిజిపి కార్యాలయానికి వెళ్లి హాజరు నమోదు చేసే ప్రక్రియను కొందరు అధికారులు విస్మరిస్తున్నట్లు తెలుస్తోంది. పూర్తిగా పట్టించుకోవడం లేదని సమాచారం. దీనిపై తదుపరి యాక్షన్ కు ప్రభుత్వం దిగే అవకాశం ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెద్ద ఎత్తున బదిలీ ప్రక్రియ చేపట్టింది. 16 మంది అధికారులకు పోస్టింగులు దక్కలేదు. గతంలో మాదిరిగా వదిలేద్దామని కూటమి ప్రభుత్వం భావించింది. అయితే మధ్యలో జగన్ ను కలిశారన్న వార్తల నేపథ్యంలో రోజు డిజిపి కార్యాలయానికి వచ్చి.. హాజరు నమోదు చేసి.. సాయంత్రం వరకు ఉండాలని ఆదేశాలు ఇచ్చింది.అయితే ఇప్పటికే తెగింపునకు వచ్చిన సదరు వైసిపి అస్మదీయ అధికారులు ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. డిజిపి ఆదేశాలను కూడా వీరు లెక్కచేయని పరిస్థితి ఉండడంతో.. వీరి విషయంలో ఏం చేయాలో అని ప్రభుత్వం ఆలోచిస్తోంది. కచ్చితంగా సీరియస్ యాక్షన్కు దిగితే గానీ వీరు లైన్ లోకి రారని భావిస్తోంది. అందుకు మార్గాలను అన్వేషిస్తోంది. అయితే జగన్ ఆదేశాలతోనే వీరు అలా చేస్తున్నారని అనుమానిస్తోంది.డిజిపి ఆదేశాలను ధిక్కరించిన వారిలో ఐపీఎస్ లు సీతారామాంజనేయులు, పివి సునీల్ కుమార్, విశాల్ గున్ని, కేకేఎన్ అన్బురాజన్,తిరుమలేశ్వర్ రెడ్డి,సిద్ధార్థ కౌశల్,మేరీ ప్రశాంతి, జి ఆర్ రాధిక తదితరులు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే చాలామంది ఐపీఎస్ లు సెలవు పై ఉన్నారు. మిగతా వారు మాత్రం డిజిపి ఆఫీసు వైపు చూసేందుకు కూడా ఇష్టపడడం లేదని తెలుస్తోంది. దీంతో వీరందరిపై ఎలాంటి చర్యలకు ఉపక్రమించాలో ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.అయితే వైసిపి హయాంలో విపరీతంగా రెచ్చిపోయిన అధికారులకు జగన్ భరోసా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే చాలామంది అధికారులు వీఆర్ఎస్ తీసుకున్నారు.ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమిస్తే తక్కువ సర్వీసు ఉన్న అధికారులు విఆర్ఎస్ తీసుకునేందుకు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. అందుకే ఒక నిర్ణయానికి వచ్చి డిజిపి ఆదేశాలను ధిక్కరిస్తున్నట్లు సమాచారం.

పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

■ శేష జీవితం సంపూర్ణ ఆరోగ్యంతో ఆనందంగా గడపండి, మీ సేవలు చిరస్మరణీయం... ■ సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయం. ■ ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించారు, మనమంతా ఒకే పోలీసు కుటుంబం. ■ పోలీసు డిపార్ట్మెంట్ లో ప్రజా సేవకే మీ సమయం, శక్తి అన్ని వినియోగించినందుకు డిపార్ట్మెంట్ తరపున ధన్యవాదాలు.

విజయవాడ నగర పోలీసు కమిషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు

విజయవాడ పశ్చిమ ఆగస్టు 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి శనివారం పదవీ విరమణ చేసిన ఏడుగురు పోలీస్ అధికారులను మరియు హెూంగార్డ్ ను పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు డి.సి.పి. కృష్ణ మూర్తి నాయుడు, పోలీస్ అధికారులు కలిసి సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించినందుకు గాను పదవీ విరమణ చేయు అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

పదవీవిరమణ పొందిన వారి వివరాలు: టి.హరికృష్ణ, డి.సి.పి. ఎన్.టి.ఆర్.పోలీస్ కమిషనరేట్ కె. శేషా రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్, సి.ఎస్.బి, అయుబ్ ఖాన్, సబ్ ఇన్స్పెక్టర్, సి.ఎస్.బి. ఎస్.రాంబాబు, సబ్ ఇన్స్పెక్టర్, సి.ఎస్.బి, కె.శ్రీనివాసరావు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్, నాల్గవ ట్రాఫిక్, పి.శివకుమారి, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్, ఒకటవ ట్రాఫిక్,అబ్దుల్ ఖుద్దుస్, ఏ.ఆర్.హెడ్ కానిస్టేబుల్,సి.ఏ.ఆర్. ఎస్.కె.జానీ, హెూంగార్డ్, ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్ వీరంతా శనివారం పదవీవిరమణ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, అడ్మిన్ డి.సి.పి ఇన్చార్జి కృష్ణ మూర్తి నాయుడు, ఏ.డి.సి.పి. జి.రామకృష్ణ, ఏ.ఓ. రంగారావు, ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు ,అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది,పోలీసు కుటుంబ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

సీనీయర్ పాత్రికేయుడు వడ్ల రంగస్వామి మృతి

గోనెగండ్ల.ఆగస్టు 31.(వార్తాప్రభ ప్రతినిధి) : గోనెగండ్ల సీనీయర్ పాత్రికేయుడు వడ్ల రంగస్వామి(80) శనివారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందారు.అనంతరం గోనెగండ్ల మండల ప్రజలకు డాక్యుమెంట్ రైటర్ గా సుపరిచితుడు అయిన వడ్ల రంగస్వామి .ఆయన కేవలం డాక్యుమెంట్ రైటర్ గానే కాకుండా 1986 నుంచి 2004 వరకు ఆంధ్రప్రభ రిపోర్టర్ గా పని చేశారు.గోనెగండ్ల మండలంలో తొలితరం జర్నలిస్టు అయిన వడ్ల రంగస్వామి భౌతికకాయాన్ని గోనెగండ్ల మండల జర్నలిస్టులు సందర్శించి పూలమాలలతో నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని, సానుభూతిని, తెలిపారు.జర్నలిస్టులు పీ.మధు,బి. రంగస్వామి,నగిరి అక్బర్ వలి, షేక్ గౌస్ మెహద్దీన్, కిరణ్, ఈశ్వర్,షఫీ, కట్టుబడి ఖలీల్,ఎన్ వి బాబు నాయుడు, అహ్మద్ వుశేన్, నరేష్,దండు ఖాజా, కడియాల వెంకటేశ్వర్లు,టిడిపి నాయకులు టీడీపీ మండల కన్వీనర్ నజీర్ సాహెబ్, తిరుపతయ్య, మాజీ సర్పంచ్ లు ఎస్ రహుమ్ తుల్లా,రంగమున, సర్పంచ్ పూజారి హైమవతి భర్త అడ్వకేట్ చంద్రశేఖర్, వార్డు సభ్యులు అక్బర్,కాజబీ, బేతాళ బడేసా,అల్లాబండ మిన్నల్లా,వైసీపీ నాయకులు ఎంపీపీ నసురుద్దీన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు టీ.బందేనవాజ్ , సీపీఐ పార్టీ మాజీ నాయకులు వి.మద్దిలేటీ, జనసేనా ఎమ్మిగనూరు నియోజకవర్గ మీడియా ఇన్చార్జి గానిగ భాషా, మాలిక్ భాషా, సుభాన్, ఖాసిం వలి, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మూడు రోజుల ఆంధ్రప్రదేశ్ సామాజిక శాస్త్ర సంఘ సంయుక్త సమావేశాలు

తిరుపతి ఆగస్టు 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఎస్వీ వైద్య కళాశాల సామాజిక శాస్త్ర విభాగము నందు మూడు రోజుల ఆంధ్రప్రదేశ్ సామాజిక శాస్త్ర సంఘ సంయుక్త సమావేశాలు శనివారంతో ముగిశాయి. ముగింపు సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సునీత సిరిగిరి మాట్లాడుతూ దాదాపు 450 మంది డాక్టర్లు వివిధ ప్రాంతాల పాల్గొన్నారు , వైద్య విద్యను యూరప్ దేశం బెలూరుస్ ముగించుకొని ఇండియా వచ్చిన వైద్య విద్యార్థులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. దాదాపు 300 మంది వైద్య విద్యార్థులు మరియు తమిళనాడు నుంచి మాస్టర్ పబ్లిక్ హెల్త్ చదువుతున్న విద్యార్థులు కూడా పరిశోధన పత్రాలతో చర్చ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ రకములైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న, ప్రజలు, జంతువులు, మరియు ప్రకృతిపై ఇంకా లోతైన పరిశోధన జరపాలని , అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంతో మనం జీవించగలమని ప్రజా ఆరోగ్య నిపుణులు ఈ సదస్సులో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ రీజనల్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ డాక్టర్ అనురాధ మెడోజ్, ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేష్, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ అప్పలనాయుడు, డాక్టర్ దేవి మాధవి, డాక్టర్ పి జై శ్రీనివాస్, డాక్టర్ కేకేఎల్ ప్రసాద్, వైద్యులు, వైద్య విద్యార్థులు, మరియు ప్రజా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

జల ప్రళయం

◆ భారీ వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తం ◆ నేషనల్ హైవే తో పాటు, ప్రధాన రహదారులన్నీ జలమయం ◆ ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీరు ◆ ఎమ్మెల్యే వసంత పర్యటన అండగా ఉంటామని హామీ

ఇబ్రహీంపట్నం ఆగస్టు 31(వార్తా ప్రభ ప్రతినిధి):- శుక్రవారం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఇబ్రహీంపట్నంలో జల ప్రళయం తాండవించింది. లోతట్టు ప్రాంతాలతో పాటు నేషనల్ హైవే,ప్రధాన రహదారులన్నీ జలమయం అయ్యాయి. ఇళ్లల్లోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పర్యటించి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. తుఫాను నేపథ్యంలో శుక్రవారం నుండి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇబ్రహీంపట్నం వ్యాప్తంగా గతంలో ఎన్నడు లేనివిధంగా భారీ వర్షం నమోదు కావడంతో వర్షం నీరుతో చెరువులు తలపించాయి.నేషనల్ హైవే పైకి సైతం వర్షం నీరు చేరడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మరియు కొండపల్లి ప్రధాన రహదారులన్నీ వర్షం నీటితో నిండిపోయాయి. రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. పలు ప్రాంతాలలో ఇళ్లలోకి వర్షం నీరు చేయటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముంపు ప్రాంతాల్లో స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పర్యటించారు. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉందని, అధికారులు అందరూ అందుబాటులో ఉన్నారని ప్రజలు ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. జెసిబి లతో సహాయ కార్యక్రమాలు చేపట్టారు.శనివారం ఉదయం నుంచి కూడా భారీగా వర్షం కురుస్తుండటంతో ప్రజలు భయం భయంగా గడిపారు. ఉదయం నుంచి కూడా ఎక్కడ జనసంచారం కనిపించలేదు. ప్రజలు ఇళ్ల నుండి బయటకు రాలేదు.

జలదిగ్బంధంలో మైలవరం....!

■ జనజీవనం అస్తవ్యస్తం ■ వరదముంపుకు గురైన లోతట్టుప్రాంతా లు ■ ఇళ్లలోకి వర్షపునీరు రావడంతో కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్న లోతట్టుప్రాంత వాసులు ■ వరదముంపుకు గురైన వ్యాపార సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయా లు ■ భారీగా ఆస్తి నష్టం

మైలవరం ఆగస్టు 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)పశ్చిమ మధ్య బంగారం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోని కారణంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు మైలవరం పట్టణం జలదిగ్బంధంలో చిక్కుకుంది.జన జీవనం అస్తవ్యస్తంగా మారింది. మండలంలోని పలుచోట్ల వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి.వందల ఎకరాల్లో పంట నీట మునిగింది.దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు మైలవరం పట్టణంలోని 30వ జాతీయ రహదారి బైపాస్, ప్రభుత్వ కార్యాలయాలు వ్యాపార సముదాయా లు పూర్తిగా ముంపుకు గురయ్యాయి.:మైలవరం పట్టణంలో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. మైలవరం సమీపంలోని ఎర్ర చెరువుకు గండిపడటంతో మైలవరం జలదిగ్బంధం లో చిక్కుకుంది.పట్టణంలోని ఎల్ హెచ్ ఆర్ కాంప్లెక్స్ అండర్ గ్రౌండ్ షాపులు పూర్తిగా నీట మునిగాయి.దేవుని చెరువు, చంద్రబాబు నగర్, రాజాపేట, శుద్ధిపేట, బాలయోగి నగర్, అయ్యప్ప నగర్,పూరగుట్ట కాలనీ లలో నివాస ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి.కళ్ళముందే లక్షలు సొమ్ము నీటిపాలైంది.ఎల్ హెచ్ ఆర్ కాంప్లెక్స్ లోని షాపులో పూర్తిగా నీటిలో మునిగి పోవడంతో ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని బయటపడ్డారు తప్ప షాపుల లోని ఫర్నిచర్ ఎలక్ట్రానిక్ వస్తువులను బయటకు చేర్చుకోలేకపోయారు. మైలవరంలోని జాతీయ రహదారి బైపాస్ రోడ్డులో ఉన్న పోలీస్ స్టేషన్, తహశీల్దార్ కార్యాలయం అలాగే ఐసిడిఎస్ కార్యాలయంలోకి వరద చొచ్చుకు వచ్చింది.టౌన్ లో డ్రైనేజీ లు పొంగిపొర్లాయి.

ఏపీలో ఆపరేషన్ ఆకర్ష్..

విజయవాడ, ఆగస్టు 31 :(వార్తా ప్రభ ప్రతినిధి): వైసీపీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ కు అత్యంత సన్నిహితుడు రాజ్య సభ ఎంపీ మోపిదేవి వెంకట రమణ పార్టీకి రాజీనామా చేయడానికి రెడీ అయ్యారు. మరో రెండు రోజుల్లో టీడీపీ తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. మరోవైపు పోతుల సునీత పార్టీకి రాజీనామా కూడా చేసేశారు. ఇదే బాటలో మరికొంత మంది వైసీపీ ఎమ్మెల్యే లు, ఎంపీలు ఉన్నట్టు పొలిటికల్ సర్కిల్స్ లో గట్టిగా ప్రచారం జరుగుతోంది.వైసీపీ అధినేత జగన్ కు అత్యంత సన్నిహిత మిత్రుడు గా పేరున్న మోపిదేవి వెంకటరమణ గత కొంతకాలం నుంచి తీవ్ర అసహనంతో అన్నారు. జగన్ తో పాటు జైలుకు సైతం వెళ్లి వచ్చిన ఆయన 2019 లో మత్స్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం జగన్ చేసిన మార్పుతో రాజ్యసభ ఎంపీ అయ్యారు. అయితే పార్టీ అధికారంలోకి వచ్చాక వేరే వ్యక్తుల అజమాయిషీ ఎక్కువైంది అనేది ఆయన ఫీలింగ్ గా మోపిదేవి సన్నిహితులు చెబుతుంటారు. పేరుకు బీసీల పార్టీ అని చెబుతారు. కానీ కొంతమంది రెడ్ల డామినేషన్ ఎక్కువైపోయింది అని జగన్ తో పాటు జైలుకు వెళ్లి వచ్చింది తామైతే.. ఇప్పుడు బయటినుండి వచ్చిన వాళ్ల ఒత్తిడి తనపై ఎక్కువైంది అని తన ఇన్నర్ సర్కిల్ లో ఉండే వారివద్ద బాధపడ్డట్టు చెబుతుంటారు. దానితో పార్టీ మారడమే బెటర్ అనే ఆలోచనకు వచ్చినట్టు రేపు లేదా ఎల్లుండి వైసీపీ పార్టీకి రాజీనామా చేసి త్వరలోనే టీడీపీ తీర్థం పుచ్చుకోవడానికి రెడీ అవుతున్నారు ఈ బీసీ నాయకుడు.ఎమ్మెల్సీ పోతుల సునీత ఆల్రెడీ వైసీపీ పార్టీకి రాజీనామా చేసేశారు. గతంలో టీడీపీ నుండి వైసీపీకి వెళ్ళిన ఆమెకు ఎమ్మెల్సీ పదవి దక్కింది.. అయితే 2024 ఎన్నికల్లో పార్టీ ఘోర పరాజయం తరువాత ఆమె కాస్త సైలెంట్ గా ఉంటూ వచ్చారు. ఇప్పుడు ఏకంగా వైసీపీ కు గుడ్ బై చెప్పేశారు. త్వరలో ఆమె కూడా మళ్ళీ టీడీపీ లోకి వెళ్ళిపోయే చాన్సెస్ ఎక్కువగా ఉన్నాయి అంటున్నారు ఆమె సన్నిహితులు.వైసిపి పార్టీకి చెందిన మరికొందరు ఎంపీలు , ఎమ్మెల్యేలు కూడా జంప్ జిలానీ కావడానికి సన్నద్ధం అవుతున్నట్టు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ గెలిచిందే 11 మంది ఎమ్మెల్యే సీట్లు. వారిలో జగన్ మినహా ఉన్నది 10 మంది ఎమ్మెల్యేలు. మరి వారిలో ఎంతమంది పార్టీ మారే ఆలోచనలో ఉన్నారో తెలియాలంటే కాస్త వేచి చూడాలి. అలాగే ఎంపీలు సైతం ముఖ్యంగా రాజ్యసభ నుండి ఎవరెవరు పార్టీ నుండి జంప్ అవుతారు అన్నది ఇప్పుడు ఏపీ పాలిటిక్స్ లో ఆశక్తి కరంగా మారింది. అన్నట్టు వీరిలో సింహభాగం టీడీపీ వైపే చూస్తున్నా .. కొందరు మాత్రం జనసేన , బీజేపీల బాట పట్టేందుకు కూడా ఎదురు చూస్తున్నట్టు ఆయా పార్టీల వర్గాలు చెబుతున్నాయి ఆ జంపింగ్ జపాంగ్ లను చంద్రబాబు ఎందుకు చూసీ చూడనట్టు వదిలేస్తున్నారు అనేది హాట్ టాపిక్ గా మారింది. గతంలో వైసీపీ నుండి ఎమ్మెల్యే లను చేర్చుకుని 2019 ఎన్నికల్లో ఘోరంగా దెబ్బతిన్నారు చంద్రబాబు. 2014 ఎన్నికల్లో ఇంచుమించు అలాగే కుదేలయ్యారు జగన్ మోహన్ రెడ్డి. మరి ఏ ధైర్యంతో ఇప్పుడు ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది కూటమి పార్టీలంటే కనపడుతున్న ఒకేఒక సమాధానం నియోజక వర్గాల పెంపు.ప్రస్తుతం ఏపీలో 175 అసెంబ్లీ నియోజక వర్గాలు 25 ఎంపీ సీట్లు ఉన్నాయి. వీటిని పెంచాల్సిన అవసరం ఉందని చాలా ఏళ్లుగా కేంద్రాన్ని అడుగుతోంది ఏపీ. అయితే 2029 వరకూ అది కుదిరేపని కాదని చెప్పిన కేంద్రం గడువు దగ్గర పడుతున్నకొద్దీ ఆ దిశగా అడుగులు వేస్తోంది . త్వరలోనే ఏపీ లో నియోజక వర్గాల సంఖ్య మరో 50 పెరిగి 225 కు చేరుకోనుంది.

చిట్టిలో ఇన్ని యాంగిల్స్ ఉన్నాయా?

హైదరాబాద్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా కెరీర్ స్పీడప్ అయిన సంగతి తెలిసిందే. జాతిరత్నాలు తో వెలుగులోకి వచ్చిన అమ్మడు తర్వాత అవకాశాలు బాగానే అందుకుని సక్సెస్ లు మాత్రం రాలేదు. అయినా అమ్మడు వేగం తగ్గలేదు. యధావిధగా ఛాన్సులు అందుకుంటుంది. ప్రస్తుతం అమ్మడి లైనప్ లో మూడు సినిమాలున్నాయి. ఇటీవల రిలీజ్ అయిన పాన్ ఇండియా చిత్రం కల్కి 2898 లోనూ భాగమైన సంగతి తెలిసిందే. తెరపై కనిపించేది కాసేపే అయినా? పాన్ ఇండియా ఐడెంటిటీ దక్కింది. త్వరలో అమ్మడు %-%మత్తు వదలరా 2%-% సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతోంది. అయితే ఈసినిమాతో తనలో మల్టీట్యాలెంట్ ని బయటకు తీసినట్లు తెలిపింది. సినిమాలో అమ్మడు సొంతంగా ఓ పాట రాసింది. దాన్ని స్వయంగా తానే ఆలపించిందిట. అంతేకాదు ఆ పాటకు తానే కోరియోగ్రఫీ చేసిందిట. విషయం క్రేజీగా లేదు. ఇలా ఎంతమంది హీరోయిన్లు ఒకే సినిమాలో ఇన్ని పాత్రలు పోషించగలరు? ఆ లెక్కన చూస్తే అమ్మడు ట్యాలెంటెడ్ అనే తెలుస్తుంది. సినిమాతో పాటు ఆ పాట కూడా హిట్ అయితే ఫరియా మంచి రచయితగా, కోరియోగ్రాఫర్ గా, సింగర్ గా కూడా రాణించొచ్చు. అసలే టాలీవుడ్ లో సరైన రైటర్ల కొరత ఉంది. అందులోనూ లేడీ రైటర్లు అయితే లేనే లేరు. ఆరకంగా ఫరియాకి ఇది మంచి అవకాశమే. నిజంగా అమ్మడి రైటింగ్ స్కిల్స్ యూనిక్ గా ఉంటే అవకాశాలు వెతుక్కునే పనిలేదు. పిలిచి మరీ ఛాన్సులిస్తారు. కోలీవుడ్ లో కూడా అమ్మడి కెరీర్ ప్రారంభించింది. వల్లి మయిల్ అనే సినిమాలో నటించింది. మరో రెండు..మూడు సినిమాలు చేస్తే ఫరియా

పుష్ప 2పై అనుమానాలు.. మాట ఇచ్చిన నిర్మాత

టాలీవుడ్ ఆడియెన్స్ అత్యంత ఆతృతగా ఎదురుచూస్తున్న చిత్రలలో పుష్ప 2 కూడా టాప్.లిస్టులో ఉంది. మొన్న ఆగస్టు 15న ఈ సినిమా రావాలి. కానీ అనుకోని కారణాలతో సినిమా విడుదల డిసెంబర్ 6కి వాయిదా పడింది. సుకుమార్ అసలు ఏమాత్రం కాంప్రమైజ్ కాకుండా సినిమాను తెరపైకి తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాడు. టైమ్ గురించి పట్టించుకోకుండా అవుట్ ఫుట్ బెస్ట్ గా ఉండాలని ఫిక్స్ అయ్యారు. ఇక డిసెంబర్ 6కి అయినా విడుదలవుతుందా లేదా అనే విషయంలో కూడా అనేక రకాల గాసిప్స్ పుట్టుకొస్తున్నాయి. దర్శకుడు సుకుమార్ సాధారణంగా సినిమా పనుల్లో ఆలస్యం చేస్తారని, తను నిర్ణయించిన సమయానికి సినిమా పూర్తి చేయలేదని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సినిమాను 2025కి వాయిదా వేస్తారనే ప్రచారం కూడా సాగింది. అయితే ఈ వార్తలపై మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత రవిశంకర్ క్లారిటీ ఇచ్చారు. వారి సమర్పణలో రానున్న మత్తు వదలరా 2 సినిమా టీజర్ ను విడుదల చేశారు. ఇక ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆయన స్పందించి క్లారిటీ ఇచ్చారు. డిసెంబర్ 6న పుష్ప 2ని విడుదల చేయడం ఖాయమని ప్రకటించారు. అంతేకాదు, ప్రేక్షకుల కోసం డిసెంబర్ 5న ప్రత్యేక ప్రీమియర్లు కూడా వేస్తున్నామని పేర్కొన్నారు. నిర్మాత రవి వెల్లడించిన వివరాల ప్రకారం, సెప్టెంబర్ 2నాటికి మొదటి భాగం ఎడిటింగ్ పూర్తవుతుందని, అక్టోబర్ 6లోపు రెండవ భాగం కూడా పూర్తవుతుందని తెలిపారు. నవంబర్ 20నాటికి మొత్తం కాపీ రెడీ అవుతుందని, నవంబర్ 25కి సెన్సార్ పూర్తి చేస్తామని చెప్పారు. ఇంకా రెండు పాటలు చిత్రీకరించాల్సి ఉందని, ఒక పాటను అక్టోబర్‌లో మరో పాటను నవంబర్‌లో విడుదల చేస్తామని కూడా ప్రకటించారు. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో పుష్ప 2 క్లైమాక్స్ సన్నివేశాల షూటింగ్ జరుగుతోందట. దీంతో పాటు రెండు పాటల చిత్రీకరణ కూడా ఉందని సమాచారం. ఇక నిర్మాత ఇచ్చిన అప్డేట్ విన్న తర్వాత పుష్ప 2 అభిమానుల ఉత్సాహం మరింత పెరిగింది. ఇక సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కథానాయకుడు అల్లు అర్జున్ పాత్రను మరింత పవర్‌ఫుల్‌గా చూపించనున్నారని సమాచారం. అయితే, డిసెంబర్

ఫ్యామిలీతో ఆ సినిమా సాధ్యమేనా?

ఇటీవల రిలీజ్ అయిన బాలీవుడ్ సినిమా బ్యాడ్ న్యూజ్ థియేటర్లో మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. బోల్డ్ కంటెంట్ తో నిండిన ఎంటర్ టైనర్ కి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. దీంతో సినిమా బాక్సాఫీస్ వద్ద 100 కోట్లకుపైగా వసూళ్లను రాబట్టింది. విక్కీ కౌశల్- త్రిప్తీ డిమ్రీ నటనతో రొమాంటిక్ పెర్ఫార్మెన్స్ తో జనాల్ని ఆకర్షించడంలో నూరు శాతం సక్సెస్ అయ్యారు. ముఖ్యంగా త్రిప్తీ బ్యూటీ సినిమాకి అదనపు అస్సెట్ గా కలిసొచ్చింది. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో అద్దె ప్రాతిపదికన (రూ.349)తో అందు బాటులో ఉంది. ఇన్నాళ్లు థియేటర్లలో అలరించిన సినిమా ఇప్పుడు ఓటీటీలోనూ దూసుకుపోవడం ఖాయమే. థియేటర్లో ఫెయిలైన సినిమాలే ఓటీటీలో ఆడేస్తున్నాయి. ఇక హిట్ కంటెంట్కి ఇంకెలాంటి రెస్పాన్స్ ఉంటుందన్నది చెప్పాల్సిన పనిలేదు. 349 రూపాయలకు కుటుంబమంతా ఒకే వేదికపై ఎంచక్కా ఆస్వాదించొచ్చు. అయితే కంటెంట కాస్త బోల్డ్ గా ఉంటుంది కాబట్టి ఫ్యామిలీ అంతా ఒకే చోట కూర్చుని ఆస్వాదించడంలో కొన్ని రకాల ఇబ్బందులుంటాయి. వాటిని అధిగ మించగలిగితే ఎలాంటి సమస్య ఉండదు. జీవితంలో ఎంతో సాధించాలని కలలు కనే అమ్మాయి అనుకోకుండా పెళ్లి చేసుకోవడం.. మరొకరితో ఎఫైర్ పెట్టుకోవడం.. చివరికి వాళ్లిద్దరి కారణంగా తల్లి కావడం అనే క్యాప్షన్ తో ఆనంద్ తివారీ తెరకెక్కించారు. ఇద్దరు తండ్రులు ఈ సంఘటనను ఎలా స్వీకరించారు ? తమ బిడ్డ కోసం ఏం చేశారు అన్నది తెలియా లంటే సినిమా చూడాల్సిందే. ఈ సినిమాలో నేహా ధూపియా కీలకపాత్ర పోషించింది.

కుండపోత వర్షానికి..... స్తంభించిన జనజీవనం

కంకిపాడు ఆగస్టు 31 (వార్తా ప్రభ, ప్రతినిధి)బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమైన వాయుగుండం గా మారడంతో గత రెండు రోజులుగా మొదటి రోజు మోస్తరుగా వర్షం పడిన శుక్రవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షానికి పట్టణం గ్రామాలు తేడా లేకుండా ఎక్కడికక్కడ జనజీవనం స్తంభించి, రోడ్లు ,పల్లపు ప్రాంతాలు వర్షపు నీరు చేరి మోకాళ్ళ లోతు వరకు రోడ్లపై నీరు నిలిచిపోయాయి.

అత్యవసర పని మీద బయటకు వచ్చిన వారి వాహనాలు, ద్విచక్ర వాహనాలు రోడ్లపై నిలిచిన వర్షానికి వెళ్లకుండా మొరాయించాయి. మండల కేంద్రమైన కంకిపాడు, బస్టాండ్ చెరువును తలపిస్తుండగా ప్రధాన రహదారులు, ఫనాదిపాడు మరియు అండర్ బైపాస్ ప్రధాన రహదారులు కాలవలను తలపిస్తున్నాయి టిడిపి సీనియర్ నాయకుడు తుమ్మలపల్లి హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ సిబ్బంది డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, పల్లపు ప్రాంతాలకి రోడ్డుపైన నిలిచిన వర్షాన్ని వెళ్లే విధంగా చర్యలు చేపట్టారు. వరద ప్రవాహంతో తెన్నేరు వన్నేరు కాలువ ఉధృతంగా ప్రవహించడంతో 12 ఎస్సీ కుటుంబాల ఇళ్లల్లోకి నీళ్లు రావడంతో ఆర్డీవో, కంకిపాడు తాహసిల్దార్ వారిని సురక్షితమైన ప్రాంతానికి తరలించారు. కోలవెన్ను దళితవాడలో వర్షపాతానికి పూరీ ఇల్లు నెల కూలింది గ్రామ టిడిపి నాయకులు తుమ్మల జగదీష్ పరిశీలించారు. కుందేరు గ్రామంలో కట్టమీద ఉన్న ఇల్లు గోడలు నేలకూలాయి, మద్దూరు, ప్రొద్దుటూరు, కోలవెన్ను, దావులూరు దళితివాడలు వరద ప్రవాహంలో రోడ్లు మునిగిపోయాయి. ఎడ తరపు లేని వర్షానికి గొడవరు జగనన్న కాలనీ చెరువులా మారింది. చెరువు మధ్యలో ఇల్లు ఉన్నట్టుగా ఆ ప్రాంతం అంతా జనాలు ఇళ్లల్లో నుంచి బయటికి రాని విధంగా వరద నీరు చేరింది మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేరని కాలనీవాసులు గగ్గోలు పెడుతున్నారు. కొన్ని గ్రామాలో పంట పొలాలు నీట మునిగాయి రైతులు వర్షపు నీటిని దారి మళ్లించే ప్రయత్నాలు చేస్తున్నారు. మద్దూరు కృష్ణానది పరివాహక ప్రాంతానికి వరద నీరు పోటెత్తడంతో శివాలయం నీట మునిగింది నది ఉధృతంగా ప్రవహించడం వలన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామని,ఎప్పుడు లేని విధంగా కంకిపాడు మండల పరిషర గ్రామాల్లో 99.44 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని అత్యవసరమైతే కానీ బయటకు రావద్దని తాహసిల్దార్ భవనారాయణ తెలిపారు.

గ్రేటర్ హైదరాబాద్ యాదవ ప్రముఖులకు బి. సి.నేత పి.ఎల్.పి. మిత్రబృందంచే ఘన సత్కారం

శ్రీశైలం,ఆగస్టు 31 :(వార్తా ప్రభ ప్రతినిధి) శ్రీశైలం మహా క్షేత్ర యాదవ నిత్య అన్నదాన సత్ర ఆవరణలో జరిగినటువంటి ఒక ప్రైవేటు కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని యాదవ ప్రముఖుల సమావేశంలో వరుసగా నాలుగు సార్లు కార్పొరేటర్ గా గ్రేటర్ హైదరాబాద్ లో ఎన్నికైనటువంటి సామాజిక స్పృహకు మారుపేరుగా నిలిచినటువంటి గుంటి శంకర్ యాదవ్ కి, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎంతో క్రేజీ ను సంపాదించుకున్నటువంటి సదరు ఉత్సవాల నిర్వాహకుడు చిట్టబోయిన లడ్డు యాదవ్, హైదరాబాద్ యాదవ్ ప్రముఖులు గుంటి శ్రీనివాస్ యాదవ్ లకు మిగతా యాదవ ప్రముఖులకు

యాదవ సామాజిక వర్గపు శ్రేయోభిలాషి పిన్నిక లక్ష్మి ప్రసాద్ యాదవ్ మరియు వారి మిత్ర బృందం ఆత్మీయ సన్మాన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. యాదవ సామాజిక వర్గపు నిత్యాన్నదాన సత్రా నిర్వహణలో తాము అన్ని విధాల సహకారం అందిస్తామని శంకర్ యాదవ్ హామీ ఇచ్చారు..ఇంత గొప్పగా ఇంత పెద్ద స్థాయిలో ఉన్నటువంటి యాదవ సత్రం దేదీప్య మానంగా వెలగడానికి తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని, భవిష్యత్తులో తన వంతు కర్తవ్యం గా తన మిత్ర వర్గాన్ని, బందు వర్గాన్ని తీసుకొని శివరాత్రి పండుగ లాంటి ముఖ్యమైనటువంటి సందర్భాల్లో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటామని సభ ను ఉద్దేశించి శంకర్ యాదవ్ తెలిపారు. శ్రీశైలం యాదవ్ అన్న సత్రం ముఖ్య నాయకులు పిన్నిక లక్ష్మి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ అనునిత్యం యాదవ నిత్యాన్నదాన సత్రంలో సుమారు 1000 మందికి పైగా ఉచితంగా అన్నదానాన్ని కుల మతాలకు అతీతంగా నిర్వహిస్తున్న విషయం ఎంతో గొప్పదని తెలిపారు. ఎన్నో ఆటంకాలు ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా యాదవులు, యాదవేతరులు ఇస్తున్నటువంటి ఆర్థిక, హార్దిక సహకారం వల్ల ఈరోజు సత్రం ఒక గుర్తింపబడిన స్థాయిలో నిర్వహించబడుతుందని తెలిపారు.శంకర్ యాదవ్ తో పాటు వచ్చినటువంటి యాదవ సోదరులకు మిత్రులకు 50 మందికి దుశ్శాలువాలతో పిన్నిక లక్ష్మి ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. రాష్ట్ర యాదవ జేఏసీ చైర్మన్ మద్దుల వెంకట కోటయ్య యాదవ్ మాట్లాడుతూ సాఫీగా నిర్వహిస్తున్నటువంటి, ముఖ్యమైనటువంటి వ్యక్తులకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్నటువంటి సామాజిక స్పృహ కలిగినటువంటి యాదవ సామాజిక వర్గం పెద్దలందరి సహకారంతో ముందుకు వెళ్లడానికి తాను నడుం బిగిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ యాదవ సంఘం నాయకులు కాటమరాజు దేవస్థాన కమిటీ ఉపాధ్యక్షులుగా బుర్రి వెంకటేశ్వర్లు యాదవ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పిన్నిక చక్రపాణి యాదవ్ , యాదవ సంఘం నాయకులు చేతుల శ్రీనివాస్ యాదవ్, యాలం మల్లికార్జున్ యాదవ్, నాగం రామకృష్ణ యాదవ్ తో పాటు రెండు రాష్ట్రాల్లో ఉన్నటువంటి యాదవ యువత పెద్దలు పాల్గొని తమకు జరిగిన ఈ సన్మానం శ్రీశైల మల్లన్న దయవల్ల జరిగిందని భావిస్తున్నామని తాము కూడా సత్ర అభివృద్ధికి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో తమ వంతుగా సహకరించి పనిచేస్తా మన్నారు.

వరప్రసాద్ సేవలు అభినందనీయం

కాకినాడ ,ఆగస్టు 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)విరుద్యోగిగా చేరి అంచెలంచెలుగా జిల్లా పరిషత్ పరిపాలనధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న కొప్పిశెట్టి స్వామి వర ప్రసాద్ సేవలు అభినందనీయం, ఆదర్శ ప్రాయమని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షులు విప్పర్తి వేణుగోపాల్ రావు పేర్కొన్నారు.జిల్లా పరిషత్ సమావేశం హాల్లో నిర్వహించిన స్వామి ప్రసాద్ ఉద్యోగ విరమణ నేపథ్యంలో ఉద్యోగుల ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ఛైర్మన్ వేణుగోపాల్ రావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం జిల్లా పరిషత్ సి.ఈ.ఓ శ్రీరామచంద్ర మూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వేణుగోపాల్ రావు మాట్లాడుతూ ప్రసాద్ ఏవిభాగంలో పని చేసినాపై అధికారులకు సంపూర్ణ సహకారం అందజేసేవారాని,అలాగే అంకిత భావంతో పనిచేసి అందరిమన్ననలు పొందడం ప్రభుత్వ ఉద్యోగిగా ఎటువంటి అవినీతి మరకలు లేకుండా జెడ్పి పరిపాలనధికారిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేయడం స్వామి వర ప్రసాద్ జీవితానికి సార్థకత సాధించారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని ఇప్పటి వరకు ప్రభుత్వానికి సేవలు అందుంచిన ప్రసాద్ ఇక నుండి కుటుంబ సభ్యుల సేవలో కొనసాగాలని చూసించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మానం కార్యక్రమంలో స్వామి వర ప్రసాద్ దంపతులను ఘనంగా సత్కారం అందజేశారు.ఈ కార్యక్రమంలో పలు ప్రాంతాల్లో వివిధ విభాగాల్లో స్వామి వర ప్రసాద్ తో కలిసి పనిచేసిన జిల్లా అధికారులు హాజరై స్వామి ప్రసాద్ సేవలును గుర్తు చేసుకుని ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ రత్నకుమారి,జిల్లా పంచాయతి అధికారిణి సౌజన్య, జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.సత్యనారాయణ, జెడ్పి డిప్యూటీ సి.ఈ.ఓ రామ్ గోపాల్, పెద్ద ఎత్తున జిల్లా పరిషత్ ఉద్యోగుల,వివిధశాఖల ఉద్యోగుల,స్వామి వర ప్రసాద్ కుటుంబ సభ్యులు,సన్నిహితులు పాల్గొన్నారు

వినాయక చవితి రోజున పొరపాటున కూడా ఈ తప్పులు చేయవద్దు ..

శ్రావణం మాసం ముగిసి త్వరలో భాద్రపద మాసంలో అడుగు పెట్టనున్నాం. దీంతో వినాయక చవితి సందడి మొదలైంది. పిల్లలు పెద్దలు ఇష్టంగా జరుపుకునే వినాయక చవితి కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. విఘ్నాలకధిపతి వినాయకుడు పుట్టినరోజును దేశంలోని డిల్లీ నుంచి గల్లీ వరకూ జరుపుకుంటారు. హిందూ మతం ప్రకారం గజాననుడు జ్ఞానానికి అధినేత. భక్తి శ్రద్ధలతో పూజించినప్పుడు గణేషుడు చాలా సంతోషిస్తాడు. భక్తుని పూజకు సంతసించి పార్వతి పుత్రుడు వరాలను కురిపిస్తాడని విశ్వాసం. శివుడిలాగే వినాయకుడు కూడా చిన్న చిన్న పరిహారలతోనే సంతృప్తి చెందుతాడు. అయితే వినాయకుడిని పూజించే సమయంలో కొన్ని పనులు చేయడం మరచిపోతే కోపం వస్తుంది. పూజ ఫలం లభించదు. మరోవైపు గణేశుడి వాహనం ఎలుక ఇంద్రియాలకు చిహ్నం. హిందూ మతంలో ప్రధాన దేవతలలో ఒకడు గణపతి. అయితే వినాయకుడిని పూజించేటప్పుడు తెలిసి తెలియక కూడా కొన్ని తప్పులు చేయవద్దు. ఈ పొరపాట్లు చేస్తే వినాయకుడికి ఆగ్రహం వస్తుంది. కష్టాలు ఎదుర్కోవాల్సి కూడా వస్తుందని పురాణాల కథనం. కనుక ఏ పొరపాట్లు చేయవద్దో ఈ రోజు తెలుసుకుందాం.. తులసి దళాలు: : పురాణాల ప్రకారం దేవాదిదేవ మహాదేవుడు పార్వతి దేవిల తనయుడు గణేశుని పూజలో తులసి దళాలను పొరపాటున కూడా ఉపయోగించవద్దు. పూజలో తులసి ఆకులను ఉపయోగించవద్దని గణేశుడు ఒకసారి తులసిని శపించాడని చెబుతారు. కనుక గణపతి పూజలో పొరపాటున కూడా తులసి దళాలను ఉపయోగించవద్దు. అయితే వినాయకుడి పూజలో దుర్బా గడ్డిని ఉపయోగించడం శ్రేయస్కరం. చంద్రుడు : గణేశుడికి.. చంద్రునికి మధ్య సఖ్యత లేదు. శివుడి శిగలో ఉన్న చంద్రుడు ఒకసారి వినాయకుడి గజరూపాన్ని వెక్కిరించాడని చెబుతారు. అందుకే ఆ సమయంలో గణేశుడు చంద్రుడిని చూసిన వారు కష్టాలు పడతారని.. నీలప నిందలకు గురవుతారని శపించాడు. వెండి వస్తువులు : వినాయక చవితి రోజున మాత్రమే కాదు గణేశ పూజలో వెండి పాత్రలు, తెల్లటి వస్తువులను ఎప్పుడూ ఉపయోగించకూడదు. తెల్ల గంధానికి బదులుగా పసుపు చందనం, పసుపు వస్త్రం, తెల్లని వస్త్రానికి బదులుగా పసుపు పూసిన దారం ఉపయోగించండి. అంతేకాదు వినాయక చవితి రోజున చంద్రుని దర్శనం శాస్త్రాలలో నిషిద్ధం. పగిలిన బియ్యం : సనాతన ధర్మం ప్రకారం వినాయకుని పూజలో పొరపాటున కూడా విరిగిన బియ్యాన్ని సమర్పించవద్దు. బదులుగా, మొత్తం బియ్యం ఉపయోగించండి. అయితే అక్షతలుగా ఉపయోగించే బియ్యంలో ముక్కలు ఉండవద్దు. అంతేకాదు వినాయకుని పూజలో పొడి బియ్యాన్ని ఉపయోగించవద్దు. మొగలి పువ్వులు : శివుడు వలెనే గణేశుడి పూజలో కూడా మొగలి పువ్వులు వాడటం నిషిద్ధం. శివుడు మొగలి పువ్వుని శపించాడు. కనుక ఈ దేశీయ పుష్పం అతని కుమారుడైన వినాయకుడికి కూడా సమర్పించరాదు. ఎండిన పువ్వులు : వినాయకుని పూజలో పొరపాటున ఎండిన లేదా వాడిన పువ్వులను సమర్పించవద్దు. పూజ సమయంలో తాజా పువ్వులు అందుబాటులో లేకపోతే పువ్వులను అస్సలు సమర్పించవద్దు. దుర్బను లేదా అక్షతలను సమర్పించినా చాలు. అంతేకాదు ఎండిపోయిన లేదా వాడిపోయిన పువ్వులతో పూజ చేయడం తప్ప. వినాయకుడికి కోపం వస్తుంది. వాస్తు దోషంతో పాటు ఇంట్లో ఆనందం, శాంతి లోపిస్తుంది. ప్రతికూల శక్తి కూడా పెరుగుతుంది.

ఈ గుహలో అన్నీ రహస్యాలే..

నేటికీ వినాయకుడి తలకు పూజలు, అభిషేకం

హిందువులు పూజించే ప్రధాన దీవుల్లో ఒకరు గణపతి. విఘ్నులు కలగనివ్వ వద్దంటూ మొదటి పూజను చేస్తారు. హిందూ పంచాంగం ప్రకారం భాద్ర మాసంలోని శుక్లపక్షంలోని చవితి రోజున వినాయకుడి జన్మ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రతి ఇంట్లో వినాయకుడు ఉత్సవాలు అంగరంగ వైభంగా జరుగుతాయి. అయితే వినాయకుడి జనానికి సంబంధించిన అనేక పురాణ కథలున్నాయి. శివపార్వతుల ముద్దుల తనయుడు గజాననుడు తనని కోరి కొలిచిన భక్తుల కోర్కెలు తీరుస్తాడని నమ్మకం. అయితే శివుడు తనని పార్వతి దేవి వద్దకు వెళ్ళనివ్వకుండా అడ్డుకుంటున్న బాలుడి తలను త్రిశూలంతో ఖండించగా బాలుడికి ఏనుగు తల అతికించి ప్రాణం పోశారు. అయితే పురాణాల కథల ఆధారంగా వినాయకుడి కత్తిరించిన తల నేటికీ ఉంది. కోపంతో మహాదేవుడు గణేశుడి తలను మొండెం నుంచి చేశాడు. మహాదేవుడు చేసిన పనికి పార్వతీదేవి చాలా బాధపడింది. అప్పుడు తన కొడుకును ఏనుగు తలని అతికించి జీవం పోశాడు. అయితే అప్పుడు తెగి పడిన వినాయకుడి ఓ గుహలో భద్రంగా ఉంది. ఆ గుహ నేటికీ ఉంది. కోల్‌కతా సమీపంలో ఉన్న ఆ గుహలో నేటికీ తెగిన వినాయకుడి శిరస్సును సందర్శించవచ్చు. ఇక్కడ గణేశ పూజగా ఈ మస్తకానికి అభిషేకం చేస్తారు. ఆ రహస్య గుహ ఎక్కడ ఉంది? గణేశుడి తల ఉన్న గుహ ఉత్తరాఖండ్‌లోని పితోరాఘర్‌లో ఉంది. ఈ గుహను పాతాళ భువనేశ్వరాగా పిలుస్తారు. ఈ గుహ ఓ పర్వతం మీద దాదాపు 90 అడుగుల ఎత్తులో ఉంది. ఈ గుహలో వినాయకుడు ఆదిగణేషుడు గా పూజలను అందుకుంటున్నారు. ఈ గుహను క్రీ.శ.1941లో ఆదిశంకరాచార్యులు కనుగొన్నారు. ఈగుహ గురించి స్కాందపురాణంలోని మానస విభాగంలో ప్రస్తావించబడింది. కలియుగ అంతానికి చిహ్నం : పాతాళ భువనేశ్వర గుహలో నాలుగు యుగాలకు ప్రతీకగా మొత్తం నాలుగు రాతి కట్టలు ఉన్నాయి. వాటిలో ఒక స్థంభం క్రమంగా పైకి లేస్తుంది. ఈ స్థంభం కలియుగ చిహ్నంగా పరిగణించబడుతుంది. ఈ స్థంభం వెయ్యి సంవత్సరాలకు ఒకసారి పెరుగుతుందని స్థానికులు చెబుతున్నారు. అంతేకాదు ఎప్పుడైతే ఈ స్థంభం గుహ గోడను తాకుతుందో ఆ రోజు కలియుగం అంతం అవుతుందని విశ్వాసం. సకల దేవతల నివాసం ఈ గుహ : అయితే ఈ పాతాళ భువనేశ్వర గుహ గురించి చాలా మందికి తెలియదు. ఈ రహస్య గుహలో వినాయకుడు తల మాత్రమే కాదు శివునితో సహా సకల దేవతలు నివసిస్తున్నారని నమ్మకం. అందు సాక్ష్యంగా ఈ గుహలో బద్రీనాథ్, కేదార్నాథ్, అమర్నాథ్ కూడా కనిపిస్తాయి. బద్రీనాథ్‌లో యమ కుబేరుడు, వరుణుడు, లక్ష్మి, గరుత్మంతుడు, గణేశుడు వంటి రాతి శిల్పాలు ఉన్నాయి. కొండల నుండి నీటి చుక్కలు : పాతాళ భువనేశ్వర గుహలో కాల భైరవుని నాలుక కూడా కనిపిస్తుంది. కాల భైరవుడు తన నోటి నుంచి గర్భంలోకి ప్రవేశించి చివరికి చేరుకున్నవారికి మోక్షం లభిస్తుందని నమ్మకం. అంతేకాదు ఈ గుహలో గణేశుడి రాతి విగ్రహం 108 బ్రహ్మకమలాల మధ్య ఉంది. ఈ బ్రహ్మకమలం నుండి నీరు నీటి బిందువుల రూపంలో వినాయకుని తలపై పడుతుంది. చుక్క చుక్క నీరు వినాయకుడు తలపై పడడం కనిపిస్తూనే ఉంటుంది. ఎవరు కనుగొన్నారు? గుహలో ఉన్న బ్రహ్మకమలాన్ని శివుడు స్థాపించాడని నమ్ముతారు. త్రేతాయుగంలో అయోధ్యలోని సూర్యవంశ రాజు ఋతుపర్ణ ఈ గుహను కనుగొన్నాడని చెబుతారు. పురాణాల ప్రకారం ఒక రోజు ఋతుపర్ణ అడవి జింకను వెంబడిస్తూ ఈ గుహ ముందుకు చేరుకున్నాడు. అప్పుడు రాజు కుతూహలంతో గుహలోకి చూడగా సకల దేవతలతో కొలువైన శివయ్యను దర్శించుకున్నట్లు తెలుస్తోంది.

భారీ వర్షాలకు ధీటుగా పెన్షన్ల పంపిణీ

● భారీ వర్షాలకు ధీటుగా పెన్షన్ల పంపిణీ ● వర్షంలోనే పంపిణీలో పాల్గొన్న ఎన్డీఏ కూటమి నాయకులు ● 80 శాతం పెన్షన్లను పంపిణీ చేసిన సచివాలయ ఉద్యోగులను కొనియాడుతున్న ప్రజలు



నందిగామ, ఆగష్టు 31 (వార్తాప్రభ) : ఒకరోజు ముందుగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వ సంకల్పాన్ని భారీ తుఫాను ఏ మాత్రం అడ్డుకోలేకపోయింది. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తున్నప్పటికిని సచివాలయ సిబ్బంది లెక్కచేయక ఆయా వార్డు గ్రామ ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి శనివారం 80% మేరా పెన్షన్లను పంపిణీ చేసి సఫలీకృతం అయ్యారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వాగులో వంకలు పొంగిపొరలడంతో పాటు పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. అటు పట్టణ మండల ఎన్డీఏ కూటమి నాయకులు రెవిన్యూ పురపాలక పోలీస్ అధికారుల సమన్వయంతో తుఫాను సహాయక చర్యలను చేపడుతూ ఇటు ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూడా పర్యవేక్షించి 80 శాతం మేర పెన్షన్లు పంపిణీ చేసి విజయాన్ని సాధించారని ప్రజలు కొనియాడుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ వాలంటరీ వ్యవస్థలను ఏర్పరచుకుని సామాజిక భద్రత పెన్షన్ల కోసం 15 రోజుల వరకు కాలయాపన చేసేవారని ఈ సందర్భంగా ప్రజలు విమర్శించారు. అతి తక్కువ మంది సచివాలయ సిబ్బందితో కేవలం ఒకే రోజులో అందున భారీ తుఫాను ను సైతం లెక్కచేయకుండా 80% మేర పెన్షన్లను పంపిణీ చేయడంతో ప్రజలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని కొనియాడుతున్నారు.

ముంచెత్తిన వర్షం -రైతుకు కన్నీళ్లే మిగిలిచేనా?

కృత్తివెన్ను,ఆగష్టు 31 (వార్తాప్రభ) : కృత్తివెన్ను బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం వల్ల కురిసిన భారీ వర్షాలు ఉమ్మడి కృష్ణాజిల్లాను అతలాకుతలం చేసింది. ముఖ్యంగా రైతుల గుండెల్లో దుఃఖాన్ని మిగిల్చింది. అందునా, కృత్తివెన్ను మండలంలోని రైతుల ఆవేదన అంతా ఇంతా కాదు. ఆలస్యంగా కృష్ణా జలాలు కాలువల ద్వారా పంట పొలాలకు చేరడం ఒక ఎత్తు అయితే ఋతుపవనాల వల్ల కురిసే వర్షాలు కూడా ఆలస్యంగానే వచ్చాయి. అయినా రైతు దిగులు చెందలేదు. మొక్కవోని ధైర్యంతో ముందుకెళ్లాడు. అసలే కృత్తివెన్ను మరియు బంటుమిల్లి మండలాల్లోని రైతులకు సంవత్సరానికి రెండు పంటలు ఎలానూ ఉండవు. అయినా పంట వేశాడు. వరి నాట్లు నాటాడు. ఇలా నాటాడో లేదో భారీ వర్షాలు రైతుల ఆశల్ని నిలువునా ముంచేశాయి. మండలంలో ఏ పంట పొలాన్ని చూసినా సరస్సులనే తలపించాయి. అప్పులు చేసి, ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి, వడ్డీలకు రుణాలు తెచ్చుకుని దేవుడి పై భారం వేసి వరి నాట్లు నాటితే ప్రస్తుతం భారీ వర్షాల కారణంగా రైతు లబోధిబోమని కంట నీరు పెట్టుకునే పరిస్థితి. దిక్కుతోచని స్థితిలో ఉన్న తమను ఆదుకోవాల్సిందిగా కృత్తివెన్ను మరియు బంటుమిల్లి మండలంలోని రైతులు ప్రభుత్వ అధికారులకు స్పందించి రైతులకు ఆదుకోవాలని కోరారు

వాగులో కొట్టుకు పోయిన యువకుడు

● చెట్టు కొమ్మను పట్టుకుని ప్రాణాలు కాపాడుకున్న వైనం

నందిగామ,ఆగష్టు 31 (వార్తాప్రభ) : ఒకపక్క ప్రజా ప్రతినిధులు మరో ప అధికారులు ఎంతగా హెచ్చరి స్తున్నప్పటికీని ప్రజలు బాధ్యతగా వ్యవహరించకపోతే ఎలాంటి నష్టాలను చవిచూడాల్సి వస్తుందో శనివారం చందర్లపాడు మండలం ముప్పాళ్ళ వాగులో జరిగిన సంఘటనే ఉదాహరణగా నిలుస్తుంది. ముప్పాళ్ళ వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నప్పటికిని చందర్లపాడు గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు అత్యుత్సాహానికి పోయి ప్రాణాలు మీదకు తెచ్చుకున్నాడు. పరిసర ప్రజలు ఎంతగా వారిస్తున్నప్పటికి లెక్క చేయక వాగు దాటే ప్రయత్నం చేసి వరదలో కొట్టుకు పోయాడు. కొంత దూరం వాగులో కొట్టుకుపోయిన సదరు వ్యక్తి అదృష్టవశాత్తు ఒక చెట్టు కొమ్మను పట్టుకుని తన ప్రాణాలను కాపాడుకున్నట్టు తెలియవచ్చింది.

ముంపుకు గురైన మహాత్మా గాంధీ నగర్ వాసులను పరామర్శించిన ఎం ఎల్ ఏ యార్లగడ్డ

● బాధితులకు భోజన ఏర్పాట్లు

హనుమాన్ జంక్షన్,ఆగష్టు 31 (వార్తాప్రభ) : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు హనుమాన్ జంక్షన్ లోని మహాత్మా గాంధీ నగర్ ముంపుకు గురవడంతో గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ శనివారం సాయంత్రం ముంపుకు గురైన ప్రాంతాన్ని పరిశీలించి బాధితులను పరామర్శించారు. మహాత్మా గాంధీ నగర్ వాసులు పలు సమస్యలను ఎమ్మెల్యే యార్లగడ్డ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన మహాత్మా గాంధీ నగర్ వాసులు ఉంటున్న సందులను రోడ్లను మేరకు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే డ్రైనేజీ లు అసలు లేవని మహిళలు చెప్పటంతో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఎండి ఓ కు చెప్పారు. అలాగే బాడితులందరికి భోజన ఏర్పాట్లు చేయాలని ఎం ఆర్ ఓ కు ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట బాపులపాడు ఉప సర్పంచ్ దుట్టా శివన్నారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, పుట్టా సురేష్ , ఇఓ సి వి ఎల్ ఎస్ ఆర్ వి ప్రసాద్ , టౌన్ పార్టీ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాస్, చిన్నాల చిన్నా, కడవకొల్లు నాగరాజు, రాజేష్ , తాడిశెట్టి శ్రీను, ఎం ఆర్ ఓ , వరికూటి నాగభూషణం, ఎం డి ఓ జోగేశ్వర రావు , పంచాయతీ రాజ్ శాఖ ఏ ఇ. జైరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జోరు వాన సైతం లెక్కచేయకుండా పెన్షన్ పంపిణీ చేసిన ఈవో ప్రసాద్

హనుమాన్ జంక్షన్,ఆగష్టు 31 (వార్తాప్రభ) : తుపాన్ ను కూడా లెక్కచేయకుండా మండల కేంద్రమైన బాపులపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి సి వి ఎల్ ఎస్ ఆర్ వి ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం తెల్లవారజాము నుండే పింఛన్ ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సెప్టెంబర్ నెలకి సంబంధించిన 'ఎన్టీఆర్ భరోసా పింఛన్లు' ఒక రోజు ముందుగానే కూటమి ప్రభుత్వం పంపిణీ చేపట్టడంతో సెప్టెంబర్ 1 ఆదివారం కావడం, ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు దినం కావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నప్పటికి లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురైనప్పటికి పెన్షన్ల పంపిణి కి ఎటువంటి అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేశారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అట్లూరి శ్రీనివాస్ , షేక్ సత్తార్ , వి ఆర్ ఓ చైతన్య తదితరులు పాల్గొన్నారు .

భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ● అప్రమత్తమైన రెవిన్యూ, పోలీసు,పురపాలక అధికారులు

నందిగామ,ఆగష్టు 31 (వార్తాప్రభ) : ఏపీలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో ఆంధ్రప్రదేశ్‌లో గత రెండు రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయని, అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్ష సూచనలు ఉన్న తరుణంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని మత్స్యకారుల వేటకు వెళ్లొద్దని సూచించారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సూచనలు చేయాలన్నారు. అవసరమైన సహాయక చర్యలకు ప్రభుత్వ సిబ్బంది సిద్ధంగా ఉండాలని చెప్పారు. మ్యాన్ హెూల్, కరెంట్ తీగలు తెగిపడే ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. వాగులు, వంకల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పట్టణంలో వర్షంపై అధికారులను ఎమ్మెల్యే సౌమ్య ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. పురపాలక సంస్థ కమిషనర్ తో ఫోన్లో మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చర్యలకు ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థకు ఆటంకం లేకుండా సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు.

రెవిన్యూ,పోలీస్,పురపాలక అధికారుల పర్యవేక్షణ.. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని వాగులు పొంగి పొరలుతుండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమై ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. పట్టణంలోని ముంపు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు ప్రజలకు అవసరమైన సహాయక చర్యలను చేపట్టారు.

ప్రజా దర్బార్ కు వెల్లువెత్తిన వినతులు

● తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్

తిరుపతి,ఆగష్టు 31 (వార్తాప్రభ) : 5వ విడత ప్రజాధర్బార్ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ కార్యాలయం నందు తుడా మాజీ చైర్మన్, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం జరిగినది. ప్రతి శనివారం లాగానే పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల నుండి చాలామంది ప్రజా సమస్యలపై వినతులను సమర్పించారు. తిరుపతి నియోజకవర్గంలోని అన్నమయ్య సర్కిల్ వద్ద తుడా ఆధ్వర్యంలో నిర్మిస్తున్న తుడా టవర్స్ నిర్మాణ కార్యక్రమానికి సంబంధించి నిధులను ఎంత మొత్తం కేటాయించారు, నిర్మాణంలో ఉన్న ప్లాట్స్ ఎవరెవరు కొనుగోలు చేశారు, ఎంత రేటుతో ప్లాట్లు అమ్మకాలకు పెట్టారు దీనిపై తగిన విచారణ జరిపించి ప్రజల ముందు ఉంచాలని వినతులు ఇచ్చిన వారు కోరారు. దీనిపై స్పందిస్తూ మాజీ తుడా చైర్మన్ నరసింహ యాదవ్ మీడియా పత్రికల వారితో మాట్లాడుతూ మున్సిపల్ శాఖకు సంబంధించిన మంత్రివర్యులకు ఈ వినతులన్నీ కూడా సమర్పించి నిర్మాణ పనులలో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపించాలని కోరుతామని తెలియజేశారు. తదుపరి వెనుతుల పరిశీలనలో స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన ఇందిరా మైదానంలోని ఇండోర్ స్టేడియం ను ప్రజలకు వినియోగంలోకి తేవాలని కోరారు. నగరంలోని కొన్ని డివిజన్ నందు డ్రైనేజీ వ్యవస్థ మురుగనీటి కాలువలలో చెత్తాచెదారంతో మునిగిపోతూ కాలువలు శుభ్రంగా లేనందున 12వ డివిజన్లో ప్రజలు చాలా అనారోగ్యానికి గురవుతున్నారని వినతి పత్రాల్లో తెలియజేశారని తెలిపారు. అదే విధంగా ద్వారా నీటి సరఫరా సరైన టైమ్ కు సరఫరా చేయకుండా నిర్దిష్టమైన సమయాన్ని కేటాయించక ఎప్పుడు పడితే అప్పుడు కుళాయిలకు నీరు అందించడం వల్ల ప్రజల అసౌకర్యానికి గురవుతున్నారు కావున నీటి సరఫరాను నిర్దిష్టమైన సమయం కేటాయించాలని కోరారు. అందిన వినతి పత్రాలు పరిశీలించిన పిదప సమస్యలకు సంబంధించి ఆయా శాఖ అధికారులకు తెలియపరచడం జరుగుతుందని నరసింహ యాదవ్ తెలియజేశారు .ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో పార్టీ కార్యాలయ కార్యదర్శి చేజర్ల మనోహరా చారి, జిల్లా కార్యదర్శి అమ్మ గుంట యశ్వంత్ రెడ్డి, జిల్లా మీడియా కోఆర్డినేటర్ చింతాచంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నాయకులు కార్యకర్తలు సహాయక చర్యల్లో పాల్గొనండి : శాసన సభ్యులు యార్లగడ్డ

● జోరువానలో వర్షప్రభావిత ప్రాంతాల్లో పర్యటన

గన్నవరం,ఆగష్టు 31 (వార్తాప్రభ) : అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నందున గన్నవరం నియోజకవర్గంలోని అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు , తెలుగు యువత సహాయక చర్యల్లో పాల్గొనాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పిలుపునిచ్చారు. విజయవాడ రూరల్ , ఉంగుటూరు , గన్నవరం , బాపులపాడు మండలాల్లో అనేక గ్రామాల్లో భారీ వర్షం కురవడంతో పంట పొలాలు , రోడ్లు పూర్తి గా నీటమునిగాయి . ఈ మేరకు గన్నవరం నియోజక వర్గ వ్యాప్తం గా ఆయా మండలాల్లో పరిస్థితిని నేరుగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితుల తో మాట్లాడి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్, రెవెన్యూ శాఖ సమన్వయంతో చెరువుల పరిస్థితిని పరిశీలించాలని సూచించారు . తాగునీరు, ఆహారం కలుషితం కాకుండా దృష్టిపెట్టాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది సహకారంతో వరద నీరు బయటకు పోయేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .. అవసరమైన ప్రాంతాల్లో ఫైర్ ఇంజన్ సహాయంతోను లేదా నీళ్ల ఇంజిన్ లు ఏర్పాటు చేసి వర్షపు నీటిని బయటకు తరలించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరద సహాయ శిబిరాలు ఏర్పాటు చేసి వరద బాధితులకు ఆహారం అందించాలన్నారు. వర్షాలు తగ్గిన తరువాత ముంపు ప్రాంతాల్లో పరిస్థితిని మెరగు పరిచేందుకు చేపట్టాల్సిన చర్యల పై అధికారులతో చర్చించి తగు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. టిడిపి నాయకులు కార్యకర్తలు వరద సహక చర్యలు పాల్గొనాలని యార్లగడ్డ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు జాస్తి వెంకటేశ్వరరావు, దయాల రాజేశ్వరరావు, పుట్టా సురేష్, అట్లూరి శ్రీను, దుట్టా శివన్నారాయణ,కాసరనేని రాజా, జూపల్లి సురేష్ , జాస్తి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతానికి యువకుడు మృతి

కృత్తివెన్ను,ఆగష్టు 31 (వార్తాప్రభ) : కృత్తివెన్ను మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన సానా రామాంజనేయులు(రాజు) అనే 34 సంవత్సరాల వయస్సు కలిగిన యువకుడు విద్యుత్ ఘాతానికి బలయ్యాడు. ఈరోజు ఉదయం పశువుల మేత కోసం గడ్డి కోసేందుకు వెళ్లి, పచ్చగడ్డిని కోస్తూ ఉండగా రొయ్యల చెరువుకు సంబంధించిన కరెంటు తీగను గమనించని యువకుడు దురదృష్టవశాత్తు కరెంటు తీగను కొడవలితో కోయడంతో కరెంటు షాక్ కు గురై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. కొడుకు మరణ వార్త విన్న ఆ తల్లిదండ్రుల హృదయ ఘోష అంతా ఇంత కాదు తమ కళ్ళ ముందే తమ కుమారుడు అనంత లోకాలకు వెళ్లిపోవడం ఆ తల్లిదండ్రులు జీర్ణించుకోలేక పోతున్నారు. సానా రాజుకు భార్య, ఇద్దరు పిల్లలు. ఇతను వాలంటీరు గా లక్ష్మీపురం సచివాలయంలో సేవలు అందించి ఉన్నాడు. అప్పటి వరకు తమతోపాటే ఉన్న వ్యక్తి ఇక లేడు అనే అంశాన్ని అతని స్నేహితులు భార్య,కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు ఇంకా నమ్మలేకున్నారు. లక్ష్మీపురం గ్రామంలో సానా రాజు మృతి కారణంగా విషాదఛాయలు అలుముకున్నాయి. విద్యుత్ షాక్ నకు గురై మృతి చెందిన సానా రాజు కుటుంబ సభ్యులకు పెడన శ్యాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అలాగే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ తన సంతాపాన్ని వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాగా విషయం తెలుసుకున్న స్థానిక కృత్తివెన్ను ఎస్ఐ ఏ పైడి బాబు తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, రాజు మరణానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం అతని భౌతికకాయాన్ని మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రి కి తరలించినట్లు ఎస్ఐ ఏ పైడి బాబు తెలిపారు. కృష్ణాజిల్లా ఎస్పీ గంగాధరరావు ఆదేశాల మే-రకు మచిలీపట్నం డి.ఎస్.పి అబ్దుల్ సుభాని పర్యవేక్షణలో పెడన సిఐ నాగేంద్రబాబు ఆధ్వర్యంలో కేసును నమోదు చేసి దర్యాప్తు చేసిన్న ట్లు ఏ స్ ఐ తెలిపారు

ప్రతి పేదకూ 'ఎన్టీఆర్ భరోసా'

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభించింది కూడా చంద్రబాబేనన్నారు. ఇప్పుడు కూడా ఒకటో తేదీ ఆదివారం రావడంతో.. ఒక రోజు ముందుగానే పెన్షన్లు అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గతంలో పదో తేదీ వరకు పెన్షన్లు పంపిణీ చేసేవారని, కానీ మేము ప్రజల గురించి ఆలోచించి.. ఒకే రోజు 100 శాతం పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా చేసేందుకే ముందు రోజు పంపిణీ ప్రారంభించామని తెలిపారు.

పెన్షన్ల పంపిణీలో ఉద్యోగుల చొరవ అభినందనీయం.. పెన్షన్ల పంపిణీలో సచివాలయ ఉద్యోగుల చొరవ అభినందనీయమని తెలిపారు. భారీ వర్షంలో కూడా ఉద్యోగులు ఉదయాన్నే పంపిణీలోకి రావడం సంతోషంగా ఉంది. నిండు గర్భిణిగా ఉన్నప్పటికీ.. ఒక ఉద్యోగి తెల్లవారు జామునే పెన్షన్ల పంపిణీలో పాల్గొనడం హర్షణీయం అన్నారు. ఆమె చిత్తశుద్ధికి మంత్రి కొల్లు రవీంద్ర ధన్యవాదాలు తెలిపారు.

పెన్షన్ దారుల హర్షం.. పెన్షన్ల పెంపు, ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయడం పట్ల పెన్షన్ దారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ సొమ్మును ద్వ్రాకాలో పొదుపు చేసుకుంటూ భవిష్యత్తుకు వినియోగించుకుంటున్నట్లు వితంతువు హర్షం వ్యక్తం చేశారు. బుట్టలతో చేపలు అమ్ముకుంటున్నానని, పెన్షన్ సొమ్ము పెట్టుబడిగా ఉపయోగపడుతోందని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పెన్షన్ సొమ్మును పెంచడంతో మందులు, వైద్య ఖర్చులకు ఇబ్బందులు తొలగిపోయాయని పలువురు వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. దివ్యాంగుల పెన్షన్ మొత్తాన్ని రూ. 15 వేలకు పెంచడంపై పలువురు దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా అందిన పెన్షన్ మొత్తంతో వైద్యానికి, ఇతర ఖర్చులకు ఆటంకాలు తొలగిపోయాయని దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో పెన్షన్ సొమ్ములో కొంత మొత్తం వాలంటీర్లు తీసుకునే వారని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకపోవడం పట్ల పలువురు పెన్షన్ దారులు సంతోషం వ్యక్తం చేశారు.

వీరులపాడు మండలంలో పెన్షన్ సంబరాలు

వీరులపాడు,ఆగష్టు 31 (వార్తాప్రభ) : సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు కావడంతో ఒక్క రోజు ముందేగానే ఎన్టీఆర్ పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం ప్రకారంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు పలు గ్రామాల్లో జుజ్జూరు, పెద్దాపురం, జయంతి, అన్ని గ్రామాల్లో వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ఉదయాన్నే వచ్చి పెన్షన్ ఇంటి వద్దకు ఇవ్వటం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

స్థంభించిన జనజీవనం

చల్లపల్లి: అవనిగడ్డ,ఆగష్టు 31 (వార్తాప్రభ) : విస్తారంగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించింది. అస్తవ్యస్త డ్రైనేజీ వ్యవస్థతో ఎక్కడికక్కడ నీరు నిలిచిపోవడంతో అవనిగడ్డ నియోజకవర్గంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎప్పటికప్పుడు అంతకంతకీ పెరిగిన ముంపు నీటితో పేదల ఆవాసాలు నీట మునిగాయి. గుండేరు ,మంగలవానిసింకు,చిల్లలవాగు తదితర ప్రధాన డ్రైనులు సరైన నిర్వహణ లేక ఎగదట్టటంతో నియోజకవర్గంలో వేలాది ఎకరాలు ముంపుబారిన పడ్డాయి. ముంపునష్టం అపారంగా ఉంటుందని పలువురి అంచనా.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన సకూరి ధనుంజయ రెడ్డి

చంద్రగిరి,ఆగష్టు 31 (వార్తాప్రభ) : 1వ తేదీ ఇవ్వవలసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ ను అవ్వ, తాతలకు ఒకరోజు ముందుగానే ఆగస్టు 31తేదీన చంద్రగిరిలో తెల్లవారుజామున 5 గంటల నుండి సచివాలయ సిబ్బందితో కలిసి టిడిపి నాయకులు సకూరి ధనుంజయ రెడ్డి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సకూరి ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు శనివారం ఉదయం నుండి పెన్షన్ దారులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఆనాడు నందమూరి తారక రామారావు పేదల కోసం పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టిన విధానాన్ని అంచలంచలుగా నగదును పెంచి 4000 రూపాయలు మరియు 6000 రూపాయలు, ఆరోగ్యం పూర్తిగా క్షీణించి బెడ్ మీద ఉన్న వాళ్ళకి 10000 రూపాయలు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న ఈ ఆర్థిక సహాయ సహకారాలకు ప్రజల దీవెనలు అందుతున్నాయి అని కొనియాడారు. ఇదే కాకుండా మధ్యతరగతి కుటుంబాలకు యువతకు నిరుద్యోగులకు కూడా ఉద్యోగ ఉపాధి పథకాలను కల్పించడానికి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ బాబు కూడా నిర్విరామంగా ప్రయత్నాలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో తీసుకొస్తున్న ఈ కూటమి ప్రభుత్వం విధానాలు రాష్ట్రాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కడియాల రవితేజ యాదవ్, లీలా కృష్ణ,టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వరద బీభత్సం...వర్ణాతీతం..!

- జలమయమైన లోతట్టు ప్రాంతాలు.
- జలదిగ్బంధంలో ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులు.
- నిలిచి పోయిన వాహనాల రాకపోకలు.
- తహశీల్దార్ కు తప్పిన ప్రమాదం.వరద నీటిలో చిక్కుకున్న కారు.

వరదలో చిక్కుకున్న తహశీల్దార్ కారు

జగనన్న కాలనీ

మండలంలో పరవాళ్ళు తొక్కుతున్న వాగులు వంకలు

జి.కొండూరు పులివాగు

భారీ వర్షాలతో జి.కొండూరు మండలం లో వరదలు బీభత్సం సృష్టించాయి. ఎటు చూసినా వరదలే కనిపిస్తున్నాయి. చెరువులు,కుంటలు మత్తళ్లు పడుతుం డగా, వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి.బుడమేరు వాగు ఉగ్రరూపానికి పక్కనున్న గ్రామాలు వణికిపో తున్నాయి.జి.కొండూరు గ్రామంలో పులివాగు పరవళ్లు తొక్కుతోంది.పులివాగు కు భారీగా వరద రావడంతో వాగు పక్కనున్న ప్రభుత్వ కార్యాలయాలు, ఇల్లు అంతర్గత రహదారులు ముంపుకు గురయ్యాయి.గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో జి.కొండూరు మండలంలో శనివారం ఉదయం 8 గంటలకు వరకు 197.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా సాయంత్రం 5 గంటల వరకు సగటున 83.8 మిల్లీమీ టర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారు లు తెలిపారు.చాలా ఏళ్ల తరువాత ఇంత పెద్ద ఎత్తున గ్రామాలు వరద ముంపుకు గురికావడం చూస్తున్నామని ప్రజలు అంటున్నారు.

జి.కొండూరు,ఆగష్టు 31 (వార్తాప్రభ) : పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ద్రోని కారణంగా గత రెండు రోజుల నుంచి ఎడతెరపిలేని భారీ వర్షాలు కురుస్తు న్నాయి.దీంతో మండలంలోని పలు గ్రామాలలో వరద బీభత్సం సృష్టించింది.

పరవళ్లు తొక్కుతున్న వాగులు వంకలు: భారీ వర్షాల కారణంగా జి.కొండూరు మండల కేంద్రంలో పులివాగు ఉగ్రరూపం దాల్చింది.వాగు పక్కన ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. తహశీల్దార్ కార్యాల యం,మండల ప్రజా పరిషత్ కార్యాలయం,మండల విద్యావ నరుల కేంద్రం,ప్రభుత్వ పాఠశాలలు, బాలురు, బాలికల వసతి గృహాలు వరద ముంపుకు గురయ్యాయి. పులివాగు వంతెన పై నుంచి వరద చొచ్చుకు రావడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

జలమయమైన లోతట్టు ప్రాంతాలు: భారీ వర్షాలతో మండలంలోని వివిధ గ్రామాలలో లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి.ప్రజలు కట్టు బట్టలతో రోడ్డున పడ్డారు.ఇండ్లలో విలువైన వస్తు సామాగ్రి నీటిలో తేలి యాడుతున్నాయి.భారీ వర్షాల కారణం గా అపార నష్టం చోటుచేసుకుంది.

తహశీల్దార్ కు తప్పిన ప్రమాదం.వరద నీటిలో చిక్కుకున్న కారు: శనివారం ఉదయం తహశీల్దార్ కార్యాలయానికి వస్తున్న తహశీల్దార్ సిహెచ్ వెంకటేశ్వర్లు జలదిగ్బంధం లో చిక్కుకున్నారు.పులి వాగు ఒడ్డున ఉన్న తహసీల్దార్ కార్యాలయం అప్పటికే వరద ముంపుకు గురికావడంతో కార్యాలయానికి వెళ్లే క్రమంలో కారు కూడా పై టాప్ వరకు మినిగిపోయింది. అక్కడే ఉన్న బూరుసు శివ అతని టీమ్ వెంటనే స్పందించి తహశీల్దార్ వెంకటేశ్వర్లు ను, డ్రైవర్ ను కాపాడారు. వరదలో చిక్కుకున్న కారును రోప్ కట్టి బయటకు తీశారు.

నీట మునిగిన ఇల్లు : పులివాగు పక్కనున్న ఇళ్ళు, కెడిసిసి బ్యాంక్, అంగన్వాడీ స్కూలు, బీసీ కాలనీ, సినిమాహాల్ సెంటర్, మసీదు ఏరియా, జి.కొండూరు శివారు జగనన్న కాలనీ (లే అవుట్) జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

బ్యూటీ పార్లర్ రంగంలో యువతకు ఉపాధి అవకాశాలు : ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

కాకినాడ,ఆగష్టు 31 (వార్తాప్రభ) : ప్రస్తుతం బ్యూటీ పార్లర్ రంగంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని,ఆ దిశగా కాకినాడ నగరంలో యువతీ,యువకులకు మరింత ఉపాధి లభించాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు.కాకినాడ లోని 50 బిల్డింగ్ సెంటర్లో రెండు అంతస్థుల్లో నూతన నిర్మించిన మిస్టర్ అండ్ మిసెస్ ... మెన్ అండ్ ఉమెన్ బ్యూటీ పార్లర్ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎంపీ కు యాజమాన్యం దుశ్శాలువ కప్పి పుష్ప గుచ్చం ఇచ్చి తీన్మార్ డప్పులతో ఘన స్వాగతం పలికారు.మెన్ అంతస్తును కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్,ఉమెన్స్ అంతస్తును ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్స్ నల్లమిల్లి శృతి రెడ్డి,డా.నల్లమిల్లి సుగుణ రెడ్డి, ప్రముఖ అడ్వకేట్స్ అద్దేపల్లి మురళీధర్(ఎఎండి) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మెట్రోపాలిటిన్ నగరాల్లో బ్యూటీ పార్లర్ రంగం అతున్నత స్థాయిలో ఉందని, ఈ రంగంలో మహిళలు కోట్లాది రూపాయలు సంపాది స్తున్నారని, హైదరాబాద్ లో మిర్రర్ అనే బ్యూటీ పార్లర్ ను ఒక మహిళా నిర్వహిస్తూ ఏడాదికి రూ.80కోట్ల కు పైగా వ్యాపారం చేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా మిస్టర్, మిస్సెస్ బ్యూటీ పార్లర్ కూడా ఉన్నత స్థాయిలో వ్యాపారం జరగాలని ఆకాశిక్షించారు. ఈ సందర్భంగా యాజమాన్యం సలీమ్, ఈశ్వరి కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్య చంద్ర హోమియో ఆసుపత్రి ఎండీ డా.సలాది సూర్య కిరణ్, శ్రీ రాఘవేంద్ర చిట్స్ అధినేత రాఘవేంద్ర రావు, కోటయ్య స్వీట్స్ అధినేత లక్ష్మణ్, న్యాయావాది వంకాయల శ్రీరామ్మమూర్తి, కాకినాడ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మంగా వెంకట శివరామకృష్ణ,ఏపీడబ్ల్యూజేఎఫ్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మాజీ అధ్యక్షులు అల్లుమల్లు ఎలియా,దుర్గారెడ్డి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

నగరంలో 95.04 శాతం పింఛన్ల పంపిణీ - కమిషనర్ భావన

కాకినాడ,ఆగష్టు 31 (వార్తాప్రభ) : కాకినాడ నగరంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని 95.04 శాతం పూర్తి చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ భావన అన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని 30,210 మంది పింఛను లబ్ధిదారులకు సెప్టెంబర్ నెల పింఛను సొమ్ము పంపిణీని ఒకరోజు ముందే ఆగస్టు 31వతేదీ శనివారం ఉదయం నుంచే ప్రారంభించారు.ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షంలోనూ ఉదయం ఆరు గంటల నుంచే పింఛనుదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి పింఛను సొమ్ము సిబ్బంది అందజేశారు. ప్రతి 50 మంది పింఛనుదారులకు ఒక కార్యదర్శిని నియమించి ఈ ప్రక్రియను సజావుగా జరిగేలా కమిషనర్ భావన ఆదేశించారు. నగరంలోని 48వ డివిజన్ ఎస్.అచ్యుతాపురంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కమిషనర్ పర్యవేక్షించారు. పింఛన్లు ఎలా అందజేస్తున్నదీ గమనించారు.పలువురికి పింఛను సొమ్ము అందజేశారు. మొత్తం 30,210 పింఛన్లకు గాను 28711 పింఛన్లు అందజేసి, 95.04 శాతం పింఛన్ల పంపిణీని పూర్తి చేశామని కమిషనర్ భావన తెలిపారు.మరుసటి రోజుల్లో మిగిలిన ఫించన్ కూడా బట్వాడా చేయబడుతుందని తెలిపారు.

గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలి

- సీపిఎం గుడివాడ పార్టీ నేతల డిమాండ్..

గుడివాడ,ఆగష్టు 31 (వార్తాప్రభ) : బస్టాండు అభివృద్ధిలో వెనకబడిపోయి ప్రజలు ప్రయాణికులానికి ఇబ్బందులు పడతా ఉన్నారని సిపిఎం పార్టీ శ్రేణులు డిమాండ్ చేసారు. ఈ బస్టాండ్ 1996 లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఐన ఆరోజే మన మన ప్రాంతవాసి నందమూరి హరికృష్ణ రావడం మంత్రి అయినప్పుడు గుడివాడ బస్టాండ్ ని అభివృద్ధి చేయాలి. ఫస్ట్ అండ్ అధిక వర్షాలు వస్తే మునిగిపోతుందని అప్పటినుంచి ప్రయత్నం చేస్తానే ఉన్నారు. అనేకమంది ఎమ్మెల్యేలు గెలిచారు. అట్లాగే అనేకమంది గుడివాడ నియోజకవర్గం ఇన్చార్జిలుగా పని చేశారు. కానీ బస్టాండ్ మాత్రం అభివృద్ధికి నోసుకోలేదు. ఇటీవల నా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బస్టాండ్ అభివృద్ధి చేయాలని ఒక ఫేసు అభివృద్ధి చేసి, రెండో ఫేస్ ని గాలికి వదిలేసారు. మొదటి ఫేస్ లో వెనకాల గ్యారేజ్ ఎంత హైట్ లేపి ఆ బస్సులకి రిపేర్ సెక్షన్ అంతా బాగు చేశారు. కానీ ప్రయాణించే బస్టాండ్ అభివృద్ధి మాత్రం మిగిలిపోయింది. చిన్న వర్షం వస్తేనే బస్టాండ్ మునిగిపోతా ఉంది. ఈ బస్టాండ్ లో నీళ్లు తోడ్డానికి ఇబ్బందులుపడుతున్నారు. కాబట్టి ఇప్పటికైనా పాలకవర్గాలు గుడివాడ అభివృద్ధిలో ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేయాలి. ఒక గుడివాడ బస్టాండ్ అభివృద్ధికి ఇంతకాలం పడితే ఇక గుడివాడని పట్టణాన్ని సుందరీ చేస్తామని అభివృద్ధి చేస్తారనేది ఈరోజు కేటాయించి దాన్ని పరిష్కారం చేయవలసిందిగా పాలకవర్గాలకు విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాలతో గుడివాడలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

- వర్షపు నీటితో అపరిశుభ్ర వాతావరణం ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్న మున్సిపల్ సిబ్బంది.
- అపరిశుభ్ర వాతావరణం ఏర్పడకుండా నిర్వహిస్తున్న శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కు ప్రజలు సహకరించాలి..

గుడివాడ,ఆగష్టు 31 (వార్తాప్రభ) : అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా.. వర్షపు నీరు నిలిచి ప్రజల ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాల మేరకు గుడివాడ పట్టణ వ్యాప్తంగా మున్సిపల్ అధికారులు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ప్రధాన డ్రైన్లతో పాటుగా. అంతర్గత డ్రైన్లలో వర్షపు నీటి ప్రవాహానికి ఇబ్బందులు తలెత్తకుండా ఎక్కడికక్కడ మున్సిపల్ సిబ్బంది సిల్ట్ ను తొలగిస్తున్నారు. వర్షాల కారణంగా అపరిశుభ్ర వాతావరణం ఏర్పడకుండా రోడ్ల వెంబడి, కాలనీలలో ఉన్న చెత్తను స్పెషల్ డ్రైవ్ ద్వారా సిబ్బంది తొలగిస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల ప్రధాన డ్రైన్లలో సిల్టును తొలగించడంతో ప్రధాన రహదారులలో రోడ్లపై నీరు నిలవడం లేదంటూ అధికారులు తెలియచేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తీసుకున్న చర్యల వల్ల సత్ఫలితాలు వస్తుండడంతో ప్రజలు అభినందిస్తున్నారు. పట్టణంలో కొన్ని లోతట్టు ప్రాంతాలు వర్షపు నీటితో ముంపునకు గురైన అలాంటి చోట్ల కూడా సమస్యను పరిష్కరించేందుకు స్పెషల్ డ్రైవ్ ద్వారా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఎక్కడైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలంటూ అధికారులు ప్రజానీకానికి సూచించారు. విరామం అనేది లేకుండా కురు-స్తున్న వర్షాల కారణంగా జిల్లాలోని ఇతర మున్సిపాలిటీల కంటే గుడివాడ పరిస్థితి ఎంతో మెరుగ్గా ఉందని అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ ను కొనసాగిస్తామన్నారు. పట్టణ వ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ను మున్సిపల్ కమిషనర్ జి. బాలసుబ్రమణ్యం నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సమస్యల తీవ్రత దృష్ట్యా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేస్తున్నారు.

నీట మునిగిన ఇళ్లను పరిశీలించిన తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ముజాహిద్ : శుక్రవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు గుడివాడ నియోజకవర్గంలోని పదో వార్డులో ఉన్న కుమ్మరి చెరువు నిండిపోయి చెరువుగట్టు పై ఉన్న ఇళ్లు నీట మునిగి ప్రజలు ఇబ్బందులు పడుతూ ఉండటంతో, అధికారులతో వెళ్లి నీట మునిగిన ఇళ్లను తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ముజాహిద్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులకు తగు జాగ్రత్తలు తెలియజేశారు. అలాగే తగు ఏర్పాట్లపై మున్సిపల్ సిబ్బందితో చర్చించారు.

మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యానికి వాన నీటిలోని కాలం వెలదీస్తున్న వృద్ధురాలు.. : గుడివాడ 11వ వార్డులో దర్శిగుంటల అమ్మాజి అనే వృద్ధురాలు నివాసం ఉంటుంది. కొద్దిపాటి వర్షం కురిస్తే చాలు.... వాన నీరు వృద్ధురాలు ఇంట్లోకి వచ్చి నిలిచిపోతుంది. తన సమస్యను పరిష్కరించాలని అనేకసార్లు మున్సిపల్ సిబ్బందికి వృద్ధురాలు మొరపెట్టుకున్న ఏటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ క్రమంలో నేడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇచ్చేందుకు వృద్ధురాలి ఇంటికి వెళ్ళగా వర్షం నీటిలో ఉంటున్న అమ్మాజీ పరిస్థితి చూస్తుంటే బాధాకరంగా ఉందని వార్డు టిడిపి ఇంచార్జ్ సయ్యద్ జబీన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి వృద్ధురాలి ఇంట్లోకి నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వృద్ధురాలికి పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో కరీముల్ల, పట్టపు చిన్నా, నయుం, అతీఫ్, సచివాలయం సిబ్బంది కోమలి తదితరులు పాల్గొన్నారు.

ఒక రోజు ముందే పింఛన్లు.. వర్షాన్ని సైతం లెక్కచేయకుండ గుడివాడ.. లో కొనసాగిన పింఛన్ల పంపిణీ ప్రక్రియ..

- పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో 17వ వార్డులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు..
- వర్షాన్ని సైతం లెక్కచేయకుండ సచివాలయం సిబ్బందితో కలిసి పంపిణీ చేసిన కూటమి పార్టీల నాయకులు..

గుడివాడ,ఆగష్టు 31 (వార్తాప్రభ) : రాష్ట్రంలో పింఛన్లను ఈ సారి ఒక రోజు ముందే లబ్ధిదారు లకు అందించారు. సామాజిక పింఛన్ పథకం ప్రవేశపెట్టిన తరువాత 1వ తేదీకి ముందు అం దించటం అనేది ఇదే మొదటిసారి. గతంలో 1వ తేదీన సెలవు వస్తే ఆనెలలో తరువాత రోజున పెన్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకునేవారు. కూటమి ప్రభుత్వం మాత్రం విన్నూత్నంగా ఒక రోజు ముందుగానే పింఛన్ అందించేలా ఏర్పాట్లకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు రావటంతో వర్షాన్ని సైతం లెక్క చేయకుండ ఏర్పాట్లను చకచక చేస్తున్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు పదిహేడవ వార్డులో జరిగిన పింఛన్ల పంపిణీ లో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు పాల్గొనగా.. వార్డు నేతలు మరీదు రోహిణీ కు మార్ -కరుణ, ముప్పిడి ఉమా తదితరులు పాల్గొన్నారు. అనారోగ్యం కారణంగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఇద్దరు వృద్ధులు (10వ వార్డు) కు టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సర్కార్ కుమారుడు షేక్ జునేద్ హాస్పిటల్ కి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. అలాగే 30 వార్డ్ ధనియాల పేట నందు అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభవంతుల రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు వార్డ్ అధ్యక్షులు మ జ్జాడ నాగరాజు మరియు వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు, సచివాలయం సిబ్బంది 30 వ వార్డు వెల్ఫేర్ ఆఫీసర్ సుజల లు వర్షాన్ని కూడా లెక్కచేయకుండా పాల్గొనడం జరిగినది. కొత్త మల్లాయ పాలేం లో వర్షాని సైతం లెక్క చేయ కూండ సచివాలయం సిబ్బంది, టీడీపీ నాయకులు షేక్ నూర్ అహ్మద్ ఇంటింటికీ వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేశారు. గౌరవ శ్రీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు గారి అదేశాల మేరకు ఎమ్మెల్యే రాము ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే మొదలైన పెన్షన్ పంపిణీ 34 వార్డు టిడిపి పార్టీ ఇంచార్జ్ ఘంటా అజయ్ మరియు వార్డు సచివాలయం సిబ్బందితో జోరు వ ర్షం కూడా లెక్కచేయకుండా ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేశారు. అలాగే ఒకరోజు ముం దుగానే మొదలైన పెన్షన్ల పంపిణీ.. లో టీడీపీ పార్టీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ మసిముక్కు వేణు నాయకత్వంలో కుదరవల్లి లో జోరు వానని సైతం లెక్కచేయకుండా పింఛన్ల పంపిణీ కార్యక్రమం కొనసాగింది. మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ మెరుగుమాల బ్రహ్మ య్య, దాసరి సురేష్ ల సమక్షంలో 36 వార్డ్ నాగవరప్పాడు నందు ప్రసన్నవల్లి చే పెన్షన్ పంపిణీ చేయబడింది. అలాగే ఎమ్మెల్యే రాము సూచనలతో జోరు వానలో కూడా సచివాలయం సిబ్బ ంది.. తో కలిసి 3 వార్డ్ లో పెన్షన్ల పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్ తదితరులు పాల్గొన్నారు. 30 వార్డ్ ధనియాల పేట నందు అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు. అలాగే మందపాడు 21వ వార్డులో నడవలేని పరిస్థితుల్లో ఉన్న మల్లవల్లి వసంతరావు కి సచివా లయం సిబ్బంది పూర్ణిమ, కన్వీనర్ భాగ్యరాజు నెంబర్ పార్వతి లు పెన్షన్ ఇవ్వటం జరిగింది.

అత్యంత వైభవంగా జరిగిన కొత్తపేట శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానం వార్షిక మహోత్సవ వేడుకలు

- శాస్త్రోక్తంగ జరిగిన గంగమ్మ పూజల్లో పాల్గొన్న టిడిపి నేత తులసి బాబు.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి..

గుడివాడ,ఆగష్టు 31 (వార్తాప్రభ) : స్థానిక కొత్తపేటలోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానం 17వ వార్షిక మహోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. వార్షిక వేడుకల్లో భాగంగా నిర్వహించిన గంగమ్మ పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనగా.. బంటుమిల్లి రోడ్ -దొండపాడు కాలువ వద్ద నిర్వహించిన గంగమ్మ పూజల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులతో కలిసి టీడీపీ నాయకుడు కామేపల్లి తులసి బాబు పాల్గొని గంగమ్మ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో వైభవంగా జరుగుతున్న అమ్మవారి వార్షిక మహోత్సవాల్లో పాల్గొనడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా తులసిబాబు ఆకాంక్షించారు. వార్షిక మహోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఏటా లోక కల్యాణార్థం గంగమ్మ పూజలు నిర్వహిస్తామని దేవస్థాన కమిటీ పెద్దలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు పులపా మహేష్, పీ.రమణ, వి. శ్రీను,జి. చిన్నారావు, ఉమాలు, ఎ. సంతోష్, కెపి.సత్తార్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188